# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -61 మంగళవారం 12 -12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




త్వరలోనే వన్‌ప్లస్ 12 లాంఛ్.. ఫీచర్లివే..

7లో

## ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే



2లో

- విబజన చట్టంలోనే దీనిని పొందుపరిచారు
- నాటి ప్రధాని మన్మోమన్ హామీ కూడా ఇచ్చారు
- మరోమారు ప్రత్యేకహోదా కోసం ప్రయత్నిస్తా
- త్వరలోనే తెలంగాణ భవన్ నిర్మాణం చేపడతాం
- తెలంగాణకు మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

## తుఫాన్ ప్రభావిత రైతులకు ప్రభుత్వం భరోసా

- రంగుమారిన ధాన్యం కొనుగోలుకు సిఎం ఆదేశాలు
- ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ స్పష్టీకరణ



2 లో

## ప్రజావాణికి పెరుగుతున్న ఆదరణ

భారీగగా తరలివచ్చి ప్రజల వినతులు

సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,డిసెంబర్12 జనవాహిని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జిదారుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని, వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జికి ఒక నంబర్ ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్జిదారుల



రిఫరెన్స్ కోసం వారి సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశనీ పంపుతున్నట్లు తెలిపారు.

- మిగతా 2లో పేజిలో

## ఆర్థిక శాఖ పుస్తకం ఆవిష్కరించిన భట్టి



హైదరాబాద్,డిసెంబర్12జనవాహిని : రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మతో పాటు ఆశాఖ ఉన్నతాధికారులు మంత్రిని కలసి అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్'అనే పుస్తకాన్ని మంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం




2లో

ఓటమితో పార్టీ కార్యకర్తలు కుంగిపోవద్దు
ముందంతా మంచి కాలం ఉంది: హరీష్ రావు











## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌కు స్థానచలనం

- హైదరాబాద్ సిపిగా కొత్తకోట శ్రీనివాసరెడ్డి
- సైబరాబాద్ సిపిగా అవినాశ్ మహంతి
- రాచకొండ సిపిగా సుధీర్ బాబు
- నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా
- డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని స్టీఫెన్ రవీంద్ర,చౌహాన్‌లకు ఆదేశం
- డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్,డిసెంబర్12 జనవాహిని తెలంగాణలో పలువురు ఐపిఎలస్‌ల బదిలీలు జరిగాయి. పలువురికి కొత్త పోస్టులను ఇవ్వగా పాతవారిని డిజిపి కార్యా లయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా ఐపీఎస్ బదిలీలకు మొదటిసారి శ్రీకారం చుట్టారు. కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కమిషనర్లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నూతన సీపీగా కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ సీపీగా సుధీర్ బాబు , సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి నియమితులయ్యారు. అలాగే హైదరాబాద్ పాత సీపీ సందీప్ శాండిల్యాను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ చౌహన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలావుంటే మాజీ డీజీపీ అంజనీ కుమార్‌పై కేంద్ర ఎన్నికల సంఘం సస్పెన్షన్ ఎత్తివేసింది. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగియక ముందే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని అప్పటి డీజీపీ అంజనీ

- మిగతా 2లో పేజిలో

## కాశ్మీర్ సమస్య ఇరు దేశాలదే

సంప్రదింపులతో పరిష్కరించుకోవాలి

చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడి



2లో



2లో

## నన్ను చూసేందుకు రావొద్దు..

పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి

## ఆందోళనకరంగా పౌరసరఫరాల శాఖ

- ఏకంగా రూ.56వేల కోట్ల నష్టం
- 12శాతం మంది రేషన్ వినయోగించడం లేదు
- కొత్త కార్డులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్

మిగతా 2లో

హైదరాబాద్,డిసెంబర్12 జనవాహిని పౌరసరఫరాల శాఖ ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత పాలకుల వల్ల శాఖలో తప్పిదాలు జరిగాయని.. ఏకంగా రూ.56వేల కోట్ల నష్టంలో ఉందని మంత్రి చెప్పారు. మంగళవారం నగరంలోని సివిల్ సప్లై భవన్ లో మంత్రి ఉత్తమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 12 శాతం వినియోగదారులు రేషన్‌కార్డులు ఉపయోగించడం లేదని చెప్పారు. కొందరు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్ హామీ వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల నుంచి సివిల్ సప్లై శాఖ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేద



ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న బియ్యం సరఫరా విషయంలో మరింత పారదర్శకంగా ఉండాలన్నారు. 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని,

# ఎపికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే

న్యూఢిల్లీ,డిసెంబర్12 ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని, విబజన చట్టంలోనే ఇది ఉందనిరోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, అందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇస్తామని...అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏపీని ఆదుకోవాలన్న లక్ష్యంతోనే పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక స్పెషల్ స్టేటస్ హామీ ఇచ్చారని అన్నారు. విభజన వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఎప్పుడో హోదా దక్కేదని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. డిల్లీలో పర్యటిస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్‌కు వెళ్లారు. అక్కడ పలు బ్లాక్‌లను మంత్రి పరిశీలించారు. ఉమ్మడి ఏపీ భవన్ ఆస్తుల వివరాలు, రాష్ట్ర వాటాను అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని కోమటిరెడ్డి పరిశీలించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలనుకుంటున్నట్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీ భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్న ఆయన.. తెలంగాణ భవన్ నిర్మాణ వివరాలను సీఎంకు వివరిస్తానన్నారు. ఇప్పటికే నిర్మాణం ఆలస్యమైందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. త్వరలో రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభిస్తామన్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఛైర్మన్‌ను కలిసి చర్చిస్తానన్న ఆయన, గత ప్రభుత్వం రూ. 300 కోట్ల విషయంలో ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా చేసిందన్నారు. రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పూర్తిగా కేంద్రం భరిస్తోందన్న కోమటిరెడ్డి,

యుటిలిటీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరిందన్నారు. గత ముఖ్యమంత్రి రూ. 300 కోట్లు ఇవ్వలేమని లేఖ రాయడంతోనే పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. 340 కి.మీ పొడవైన రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణకే మణిహారం అని, సగం తెలంగాణ రాష్ట్రం దీని కింద కవర్ అవుతుందన్నారు. దేశంలో మరెక్కడా ఇంత పెద్ద రింగ్ రోడ్డు ప్రాజెక్టు లేదన్నారు.ముఖ్యమంత్రితో చర్చించి యుటిలిటీ ఖర్చులు భరిస్తామంటూ కేంద్రానికి లేఖ రాయిస్తానన్నారు. నెల రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చూస్తామని, రూ. 60 కోట్లకు ఒక టెండర్ చొప్పున బిట్లుగా పనిని విభజించి త్వరగా పూర్తయ్యేలా చూస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నల్గొండ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేశారు. 1999, 2004, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం

సాధించిన తొలి సభ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. వైఎస్, రోశయ్య మంత్రివర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పని చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖల మంత్రిగా పని చేసిన ఆయన, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2011 అక్టోబరు 5న మంత్రి పదవికి రాజీనామా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

. 2022 ఏప్రిల్ 10న శాసనసభ ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా నియామకం అయ్యారు. 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం సంపాదించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచి పోటీ చేసి విజయం సాధించి...మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## ప్రజావాణికి పెరుగుతున్న ఆదరణ



(మొదటి పేజి (తరువాయి)

ప్రజావాణి నిర్వహణను జలమండలి ఎండి దాన కిషోర్, జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎఎస్ అధికారి ముషారఫ్ అలీ, ఆయుష్ డైరెక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్ నందు ఇక నుండి వారానికి రెండు రోజులు పాటు ప్రజావాణి నిర్వహించనున్నట్లు ప్రజాభవన్ అధికారులు వెల్లడించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి విజ్ఞాపనలు ఇచ్చుటకు ప్రజాభవన్ కు చేరుకోవాలని అర్జిదారులకు అధికారులు సూచించారు. ఈ శుక్రవారం 15వ తేదీన ప్రజావాణి వుంటునీదని అధికారులు వెల్లడించారు.

## కాశ్మీర్ సమస్య ఇరు దేశాలదే

బీజింగ్,డిసెంబర్12: కశ్మీర్ సమస్యను భారత్, పాకిస్థాన్‌లు పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని చైనా సూచించింది. ఇది ద్వైపాక్షిక విషయం , ఈ వరుసలోనే చర్చలు అవసరం అని మంగళవారం చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. కశ్మీర్ సంబంధిత ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు గురించి చైనా ప్రతినిధి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. పాకిస్థానీ జర్నలిస్టు ఈ సందర్భంగా భారతదేశ సుప్రీంకోర్టు తీర్పుపై చైనా స్పందనను కోరారు. దీనికి చైనా తరపున నింగ్ సమాధానం ఇచ్చారు. కశ్మీర్ విషయంలో చైనా వైఖరి సుస్పష్టంగా ఉందని ఈ ప్రతినిధి తెలిపారు. ఇరుదేశాలే సమస్యను పరిష్కరించుకోవల్సి ఉంటుందని ఈ మహిళా ప్రతినిధి వెల్లడించారు. శాంతియుత పద్ధతులు, ఐరాస ఛార్టర్, భద్రతా మండలి తీర్మానాలు కశ్మీర్ విషయంలో ఖరారు అయి ఉన్నాయని, వీటి పరిధిలోనే భారత్ పాకిస్థాన్ సరైన రీతిలో పరిష్కారాలు వెతుక్కోవల్సి ఉంటుందన్నారు. ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు తీర్పు పట్ల పాకిస్థాన్ స్పందించింది. ఆర్టికల్ 370 రద్దు సబబే అనే తీర్పు చట్టరీత్యా చెల్లనేరదని స్పందించింది. అంతర్జాతీయ న్యాయం పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం నిలవజాలదని చైనా మిత్రదేశం అయిన పాకిస్థాన్ ప్రకటించింది. కాగా ఇది పూర్తిగా ఇరుదేశాల వ్యవహారం అని , సంప్రదింపులు ముఖ్యమని చైనా పేర్కొంది.

## ఆందోళనకరంగా పౌరసరఫరాల శాఖ

కానీ ప్రజలు వాటిని ఉపయోగించుకుంటున్నారాఅన్నది మనం గమనించాలని ఆధికారుకులకు సూచించినట్లు తెలిపారు. కిలో 39 రూపాయలు పెట్టి బియ్యం సేకరించి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని.. కానీ, అవి పేదలు తినకపోతే ఇంత పెద్ద గొప్ప ఉచిత బియ్యం పథకం నిరుపయోగం అవుతుందని అన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బియ్యం పేదలకు ఎలా ఉపయోగకరమైన పథకంగా ఉంటుందో అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారని.. పేదలకు ఇస్తున్న బియ్యం వారు తినే విదంగా ఉండాలి తప్ప.. దుర్వినియోగం కావొద్దని అన్నారు. మిల్లర్ల సమస్యలపైనా అధికారులతో చర్చించామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవినీతిలేని పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు. సచివాలయంలో యాసంగి, వర్షాకాంలో ధాన్యం ఉత్పత్తిపై అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం నాణ్యత అధికారులు మంత్రికి వివరించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. రూ.56 వేల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పారు.

## యశోదలో కెసిఆర్‌కు మంమంత్రుల పరామర్శ

హైదరాబాద్,డిసెంబర్12 :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు (పరామర్శలు కొనసాగుతున్నాయి. తుంటి ఎముక ఫ్యాక్చర్‌తో ప్రస్తుతం కేసీఆర్ సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కేసీఆర్‌ను కలిసి పరామర్శిస్తున్నారు.చంద్రశేఖర్‌రావుని మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... కేసీఆర్‌ని పరామర్శించేందుకు వచ్చాం. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు... బహుశా రెండురోజుల్లో కేసీఆర్ డిశ్చార్జ్ అవుతారని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కేసీఆర్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నాం. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కోరాం. స్పీకర్ ఎన్నికలో కూడా ఏకగ్రీవంగా ఎన్నిక జరిగే విధంగా సహకరించాలని కేసీఆర్‌ని కోరాం. కేసీఆర్‌కి ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని అందించాలని కోరాం. అందరూ నాయకులను కలుపుకుని ప్రజలకు మంచి పాలన అందిస్తామని కేసీఆర్‌కి చెప్పామని దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తాజాగా మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫోన్ చేసి కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మరోసారి కేటీఆర్‌కు ఫోన్ చేసి కేసీఆర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ బుధవారం స్వయంగా వచ్చి కేసీఆర్‌ను పరామర్శించనున్నారు. ఇప్పటికే కేటీఆర్‌కు గవర్నర్ ఫోన్ చేసి కేసీఆర్ ఆరోగ్యస్థితి పై ఆరా తీసి పరామర్శించిన సంగతి తెలిసిందే.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో భరోసా

### - రుద్యోగలు సమస్యలు సిఎంకు వివరిస్తాం: వెంకట్

హైదరాబాద్,డిసెంబర్12 నిరుద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు పేపర్ లీకవుతున్నాయని మొరపెట్టుకున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. ఆరోజు రేవంత్‌రెడ్డి చెపినట్టు .. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేస్తానని మాట ఇచ్చారన్నారు. సోమవారం సీఎం 48 గంటల్లో పేపర్ లీకేజీలపై టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని వివరణ అడిగితే ఆయన తప్పిదాలను కప్పిపుచ్చుకోడానికి రాజీనామా చేశారని చెప్పారు. టీఎస్పీఎస్సీ ప్రక్షాలనపై సీఎం తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులకు భరోసాని ఇస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ విషయంలో సీఎం కలిపించిన భరోసాకి విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు. రాష్ట్రంలో వివిధ శాఖలల్లో ఉన్న భర్తీలను నిరుద్యోగులతె భర్తీ చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భావిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎన్ఎస్‌యూఐ పనిచేస్తుందని తెలిపారు. సీఎం సమక్షంలో టీఎస్పీఎస్సీ (÷ూఖాఅ) నిరుద్యోగులకు న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని నమ్ముతున్నామని బల్మురి వెంకట్ పేర్కొన్నారు.

## టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ రాజీనామా




హైదరాబాద్,డిసెంబర్12 టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనా రాయణ రాజీనా మా చేశారు. తాను ఏ తప్పు చేయ లేదు.. అయినా తప్పు కుంటు న్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితు ల్లో తమ బాధ్యత నిర్వర్తించే వాతావరణం లేదని పేర్కొన్నారు. కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నియామకాలు జరగా లన్న ఉద్యోగార్థుల ఆకాంక్షలను గౌరవిస్తున్నాను. ఇప్పుడే కాదు.. తన విద్యార్థి జీవిత కాలం నుంచి కూడా తాను నిరుద్యోగుల పక్షమే. ఇక ముందు కూడా నిరుద్యోగుల పక్షమే. మీ అందరి ఆశలు, ఆకాంక్షలు వీలైనంత త్వరగా నెరవేరాలని కోరుకుంటున్నానని సత్యనారాయణ పేర్కొన్నారు.

## నన్ను చూసేందుకు రావొద్దు..

### పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్: తనను పరామర్శించేందుకు ఎవరూ యశోద ఆసుపత్రికి రావొద్దని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ (%ఖజ=%) విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం వీడియో సందేశం విడుదల చేశారు.‘‘10 రోజుల వరకు నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దు. ఆసుపత్రిలో వందలాది మంది రోగులకు ఇబ్బంది కలగకూడదు. ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున ఎవరూ రావొద్దని వైద్యులు చెప్పారు. నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాను.త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ మధ్యకు వస్తా. కోలుకున్న తర్వాత తప్పకుండా ప్రతి ఒక్కరినీ కలుస్తా. నా పట్ల అభిమానం చూపుతున్న కోట్లాది ప్రజలకు కృతజ్ఞతలు. దయచేసి సహకరించండి’’ అని పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

## అరెస్టయిన హమాస్ మిలిటెంట్లు..

### కీలక విషయాలు వెల్లడించారు: ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ , తమ లక్ష్యాలు నెరవేరిన తర్వాతే హమాస్‌పై చేస్తోన్న యుద్ధం ఆగుతుం దని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లాంత్ స్పష్టం చేశారు. అలాగే హమాస్‌కు చెందిన జబాలియా, షెజాయియా బెటాలియన్లు పతనం అంచున ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అలాగే బందీల విడుదల కోసం హమాస్‌తో కొత్త ఒప్పందాలు ఉంటాయా..? అని మీడియా ప్రశ్నించగా.. ఇజ్రాయెల్ సైనికంగా మరింత ఒత్తిడి తెస్తే.. బందీల విడుదలకు సంబంధించి మరిన్ని ఆఫర్లు వస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఆఫర్లు వచ్చినప్పుడు తాము వాటిని పరిశీలిస్తామని చెప్పారు. అంతేగాకుండా కస్టడీలో ఉన్న మిలిటెంట్లు ఆసక్తికర విషయాలు చెప్తున్నారని వ్యాఖ్యానించారు. హమాస్‌కు పట్టున్న స్థావరాలను మేం చుట్టుముట్టాం. మాతో పోరాడేందుకు ఏళ్ల తరబడి సిద్ధమైన బెటాలియన్లు ఇప్పుడు పతనం అంచున ఉన్నాయి. లొంగిపోయేవారికి ఎలాంటి హాని తలపెట్టం. ఇప్పటివరకు ఇజ్రాయెల్ సైన్యం అరెస్టు చేసిన వారిలో అక్టోబర్ ఏడున దాడి చేసిన వారు కూడా ఉన్నారు. వారు మాకు ఆసక్తికర విషయాలు చెప్తున్నారు’ అని అన్నారు. అలాగే హమాస్ అధిపతి యహ్యా సిన్వర్‌కు హెచ్చరికలు పంపారు. సీనియర్ కమాండర్లు అయినా, కిందిస్థాయి మిలిటెంట్లు అయినా వారందరి పరిస్థితి ఒకేలా ఉంటుందని చెప్పారు. వారు లొంగిపోవడమో లేక చావడమో జరుగుతుందని, మూడో ఆప్షన్ ఉండదన్నారు.గత కొన్నిరోజులగా పదులు సంఖ్యలో హమాస్ మిలిటెంట్లు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఇదివరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఇప్పుడు రక్షణ మంత్రి కూడా ఇదే విషయం చెప్పారు. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంతవరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.



## హైదరాబాదీలకు అభినందనలు: కేటీఆర్

హైదరాబాద్: అమెరికాకు చెందిన కన్సల్టెన్సీ, ఆర్థిక సేవల సంస్థ ‘మెర్సర్’ తాజాగా ఉత్తమ జీవన ప్రమాణాలతో కూడిన ప్రపంచ నగరాల ర్యాంకింగ్ ను విడుదల చేసింది.భారత్ నుంచి హైదరాబాదుకు 153వ స్థానం దక్కగా, పూణే 154వ స్థానంలోనూ, బెంగళూరు 156వ స్థానంలోనూ ఉన్నాయి.మెర్సర్ జాబితాపై తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. భారత్ లో మరోసారి హైదరాబాద్ నగరమే ది బెస్ట్ సిటీగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. 2015 నుంచి భారత్ లో అత్యుత్తమ నగరంగా నిలవడం హైదరాబాద్ కు ఇది ఆరోసారి అని కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాదీలకు ఈ సందర్భంగా అభినందదనలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.కాగా, మెర్సర్ జాబితాలో



ఆస్ట్రియా రాజధాని వియన్నా జీవన ప్రమాణాల పరంగా అత్యుత్తమ నగరంగా నిలిచింది. ఈ జాబితాలో స్విట్జర్లాండ్ నగరం జ్యూరిచ్ కు రెండో స్థానం, న్యూజిలాండ్ నగరం ఆక్లాండ్ కు మూడో స్థానం లభించాయి. అత్యంత దారుణమైన నగరాలుగా ఎన్ జమేనా (చాద్), బెంగుయి (సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్), ఖర్టూమ్ (సూడాన్) ర్యాంకింగ్ లో అట్టడుగున నిలిచాయి.

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌కు స్థానచలనం

(మొదటి పేజి (తరువాయి)

కుమార్‌తోపాటు అదనపు డీజీ సంజయ్ కుమార్, మహేశ్ భగవత్ కలిశారు. దీంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేయగా, మిగిలిన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు నోటీసులు జారీచేసింది. అయితే తాను ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని ఈసీకి మాజీ డీజీపీ తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజున రేవంత్ రెడ్డి పిలిస్తే వెళ్లానని చెప్పారు. ఇలాంటి ఘటన పునరావృతం కాదని వివరణ ఇచ్చారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఈసీ.. సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సీఈసీ సమాచారం అందించింది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది.. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడయ్యాయి. ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో కొనసాగింది. పూర్తిస్థాయిలో కౌంటింగ్ పూర్తికాకముందే డీజీపీగా ఉన్న అంజనీకుమార్ మధ్యాహ్నం సమయంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్‌తో కలిసి రేవంత్ వద్దకు వెళ్లిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతోపాటు ఓట్ల లెక్కింపు పూర్తవకముందే డీజీపీ హోదాలో రేవంత్ రెడ్డిని కలవడంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆనపై సస్పెన్షన్ వేటువేసిన విషయం తెలిసిందే.

## టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనకు సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీఎస్‌పీఎస్సీపై సమీక్ష చేపట్టారు. మంగళవారం నిర్వహిం?చిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలన్నారు.యూపీఎస్సీతో పాటు ఇతర రాష్ట్రాలలో పరీక్షల నిర్వహాణపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. టీఎస్‌పీఎస్సీకి కావాలసిన సిబ్బందిని, ఇతర వనరులు వెంటనే సమకూర్చాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

**మూసి అభివృద్ధి పై సమీక్ష:**

మూసి నది ప్రారంభం నుంచి చివరి వరకు మొత్తాన్ని ఉపాధి, ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసిని పర్యటన ప్రాంతంగా డెవలప్ చేయాలని తెలిపారు. మూసి నది వెంట బ్రిడ్జీలు, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రైవేటు పార్ట్నర్ షిప్ విధానంతో నిర్మించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మూసిలో మురుగు నీటి తగ్గించే విధంగా అవసరమైన చోట మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు.

**టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహాణపై సమీక్ష:**

టెన్త్,ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలోలాగా పేపర్ లీక్‌లు జరగకుండా జాగ్రత్తపడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ,ప్రైవేటు విశ్వ విద్యాలయాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో జూనియర్ కాలేజీల అవసరం ఎక్కడ ఉందో వాటి వివరాలు వెంటనే ఇవ్వాలన్నారు.

# విభజన చట్టంపై పోరాటానికి చెల్లుచీటీ

## కేంద్రాన్ని నిలదీయలేకపోతున్న ప్రభుత్వం - ప్రజల ఆకాంక్షలను పక్కకు పెట్టిన జగన్

విజయవాడ,డిసెంబర్12 విభజన చట్టంలోని హామీలను సాధించుకోవడంలో నాటి టిడిపి ప్రభుత్వం గట్టిగా చొరవ చూపలేదు. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్నా పెద్దగా లబ్ది చేకూరలేదు. ఇప్పటి వైసిపి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. 2024 వరకూ రాజధానిగా హైదరాబాద్‌లో కొనసాగే అవకాశాన్ని చేజార్చుకోవడం, గొప్పలకు పోయి రాజధాని, పోలవరం బాధ్యతలను నెత్తినేసుకోవడం వంటి తప్పిదాలను టిడిపి చేస్తే ఇప్పుడు మరోవిధంగా వైసిపి కూడా కేంద్రం బాధ్యతారాహిత్యం మీద గట్టిగా నిలదీయడం లేదన్న విమర్శలను పాలకులు పెద్దగా పట్టించుకోవడం లేదు. మోడీ ప్రభుత్వాన్ని నిలదీసేం దుకు ధైర్యం చాలడం లేదన్న విమర్శలను జగన్ ప్రభుత్వం ఎదుర్కొంటోంది. నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా పదేళ్ల పాటు హైదరాబాదే కొనసాగుతుందని, రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం స్పష్టం చేసింది. ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా, తొలి ఏడాది బడ్జెట్ లోటును కేంద్ర బడ్జెట్‌తో భర్తీ చేయడం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక పన్ను రాయితీలు, పోలవరాన్ని కేంద్ర నిధులతో పూర్తిచేయడం వంటి వాగ్దానాలూ ఇచ్చింది. కాని అమరావతి నిర్మాణానికి పునాది పడినరోజే చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టితో మోడీ సర్కార్ తన బాధ్యతకు సమాధి కట్టేసింది. ఇప్పటికైనా కేంద్రం నుంచి రావాల్సిన చట్టబద్ధమైన హక్కులను, నిధులను సాధించుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. మూడు రాజధానులు అంటూ నాలుగున్నరేళ్లుగా రాజధాని లేకుండా చేసుకున్నారు. మరావతినే రాజధానిగా కొనసాగించాలని ప్రాంతాలకు అతీతంగా మెజార్టీ ప్రజలు ఆకాంక్షించిన మాట వాస్తవం. అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ గత టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేసిననాడు ప్రతిపక్ష నేత హోదాలో జగన్ కూడా ఆ నిర్ణయాన్ని స్వాగతించారు.



అందుకనే తన నివాసం రాజధాని ప్రాంతమైన తాడేపల్లిలో నిర్మించుకున్నట్లు ప్రకటించారు. కాని అధికారంలోకి వచ్చిన వెంటనే వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల అంశాన్ని తెర పైకి తెచ్చారు. ఇప్పటికీ రాజధాని రైతుల ఆందోళన కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ మొత్తం వ్యవహారంలో రాజధాని నిర్మాణానికి బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని చాటుకుంది. రాజధానిని మూడు భాగాలుగా విడగొట్టి మూడు చోట్ల ఏర్పాటు చేయడమే అభివృద్ధి వికేంద్రీకరణగా ప్రభుత్వం చేస్తున్న వాదన కూడా అసంబద్ధమైనదే. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల లోనూ సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఆయా ప్రాంతాల వనరులను, పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాల్సి వుంటుంది. ప్రధానంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం వంటి ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.
వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బాధ్యత కూడా కేంద్రానిదేనన్న విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ప్రజలందరి ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతినే రాజధానిగా కొనసాగించాలన్న డిమాండ్ అన్ని పక్షాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిపక్షాలను కలుపుకొని ఉమ్మడిగా పోరు సల్పి కేంద్రం నుంచి చట్టబద్ధంగా రావాల్సిన ప్రత్యేక హోదా, నిధులు, హక్కులను సాధించుకో వాలని కూడా విపక్షనేతలు సూచిస్తున్నారు.


## అధికారుల పర్యవేక్షణ లోపం

### - చౌకబియ్యం అక్రమ రావాణా

నిజామాబాద్,డిసెంబర్12:అక్రమంగా తరలిస్తున్న వందల క్వింటాళ్ల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకోగా, అనధికారంగా తరలింది లెక్కకు అందనంత ఉంటుందని అంటున్నారు. బియ్యం అక్రమ రవాణాను నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నా అక్రమ రవాణా ఆడగం లేదు. పేదలకు చెందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నా అక్రమ రవాణా తగ్గడం లేదు. లబ్ధిదారులకు సక్రమంగా సరకుల పంపిణీని పర్యవేక్షణ చేయాల్సిన మండల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలు పాతుకుపోయాయి. డీటీల సాయంతో నిత్యం తనిఖీలు చేస్తూ అక్రమ రవాణా జరుగుతున్న ప్రదేశాలపై నిఘా ఉంచామన్నా ఎక్కడా కానరావడం లేదు. నిరుపేదల కడుపుకొట్టి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారనే దారుణం ఈ తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. చెక్‌పోస్టు దాటి బియ్యం మహారాష్ట్రకు తరలుతోంది. స్థానికంగా ఉన్న వ్యాపారులు బియ్యాన్ని సేకరించి పాలిష్, ప్యాకింగ్ చేసి మళ్లీ విక్రయిస్తున్నారు. రేషన్ సరకుల ఇంటర్‌నెట్‌లో కీ రిజిస్టర్ ఆధారంగా విడుదలవుతున్నాయని డీలర్లు అక్రమాలకు తెరతీస్తున్నారు. మీ సరకులు అన్‌లైన్‌లో రాలేదని లబ్ధిదారులను ముప్పతిప్పలు పెట్టి, రేషన్ కార్డులను తీసుకుని సరకులను కాజేస్తున్నారు. వస్తువుల ధరల పట్టికలు ఏ రేషన్ దుకాణంలో కానరావు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రతి మాసం అన్ని దుకాణాలను తనిఖీ చేయాల్సి ఉండగా, ఈ తనిఖీలు మొక్కుబడిగా సాగుతున్నాయి.

## ప్రజాస్వామ్యం కోసం ప్రజలు పోరాడారు

### - ప్రశ్నించే గొంతుకగా ఉంటా: కూనంనేని



ఖమ్మం,డిసెంబర్12 ప్రజాస్వామ్యం,స్వేచ్ఛ,వాక్ స్వాతంత్ర్యం, భావస్వేచ్ఛ కోరుకున్నారు కాబట్టే 10 ఏళ్ల రాచరిక పాలనకు చరమగీతం పాడారని సిపిఐ నేత, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజలు వారి బాధలు చెప్పుకోవడానికి,ఆ బాధలను వినే నాయకులను ఇష్టపడతారన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని నమ్మదగ్గ హామీలు ఇచ్చిందన్నారు. కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని కూనంనేని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల లింకును తాము బయటపెట్టి, ఓడించాలను కున్నామన్నారు. అందుకే చివరి నిమిషంలో కాంగ్రెస్‌తో ఒక్క సీటు ఇచ్చినా పొత్తు పెట్టుకున్నామని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, న్యూడెమోక్రసీ, సీపీఎం, జనసమితి పార్టీలు మనస్ఫూర్తిగా పనిచేశాయన్నారు. ఈ గెలుపు ఒక్క సీపీఐది కాదని.. ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండాలని అనుకున్న ప్రతి ఒక్కరిదన్నారు. పేదవాడి గొంతుక వినిపించాలని అనుకున్న న్యాయం కోసం తనను ఆదరించారన్నారు. ఇంకా చాలా మంది కమ్యూనిస్టులు ప్రశ్నించేందుకు అసెంబ్లీలో ఉండాలని.. కానీ తనకు ఒక్కడికే అవకాశం వచ్చిందన్నారు. అయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.

## శిలాజ ఇంధనాలను అంతం చేయండి

### - భూ గ్రహాన్ని రక్షించే చర్యలు కావాలి

### -అంతర్జాతీయ వేదికపై 12 ఏళ్ల మణిపూర్ బాలిక నిరసన



న్యూఢిల్లీ,డిసెంబర్12: దుబాయ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి వాతావరణ సమావేశం 2023 లో మణిపూర్‌కు చెందిన 12 ఏళ్ల వాతావరణ కార్యకర్త లిసిప్రియ కంగుజం నిరసన తెలిపారు. కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక్కసారిగా వేదికపైకి వచ్చిన బాలిక 'శిలాజ ఇంధనాలను అంతం చేయండి. మన గ్రహాన్ని, భవిష్యత్తును రక్షించండి.' అనే ప్లకార్డును ప్రదర్శించింది. శిలాజ ఇంధనాల వాడకానికి వ్యతిరేకంగా ఆమె ఈ నిరసన తెలిపారు. ప్లకార్డుతో వేదికపైకి దూసుకొచ్చిన ఆమె ఓ చిన్న ప్రసంగం కూడా చేశారు. ఆమె ప్రసంగానికి మెచ్చి అక్కడ ఉన్నవారంతా చప్పట్లతో లిసిప్రియను అభినందించారు. సీఓపీ 28 డైరెక్టర్ జనర్ అంబాసిడర్ మజిద్ అల్ సువైదీ మాట్లాడుతూ లిసిప్రియ ఉత్సాహాన్ని ప్రశంసించారు. ఈవెంట్‌కు హాజరైన ప్రేక్షకులతో ఆమెకు మరోసారి చప్పట్లు కూడా కొట్టించారు. కాగా లిసిప్రియ వేదికపై నిరసన తెలుపుతుండగా కార్యక్రమం నిర్వహకులు ఆమెను నిర్బంధించి బయటికి తీసుకెళ్లారు. అందుకు సంబంధించిన 2 నిమిషాల 17 సెకన్ల వీడియోను లిసిప్రియ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'ఈ నిరసన తర్వాత వారు నన్ను 30 నిమిషాలకుపైగా నిర్బంధించారు. నా ఏకైక నేరం వాతావరణ సంక్షోభానికి ప్రధాన కారణమైన శిలాజ ఇంధనాలను తొలగించమని అడగడం. ఇప్పుడు వారు నన్ను సీఓపీ 28 నుంచి తొలగించారు. నా నిరసనకు సంబంధించిన పూర్తి వీడియో ఇక్కడ ఉందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరొక పోస్ట్‌లో 'శిలాజ ఇంధనాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు నా బ్యాడ్జ్‌ను నిలిపివేయడానికి కారణం ఏమిటి? మీరు నిజంగా శిలాజ ఇంధనాలకు వ్యతిరేకంగా నిలబడితే, మీరు తప్పనిసరిగా నాకు మద్దతు ఇవ్వాలి. మీరు వెంటనే నా బ్యాడ్జ్‌లను విడుదల చేయాలి. ఇది ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సూత్రానికి విరుద్ధం. ఐక్యరాజ్యసమితిలో నా స్వరం వినిపించే హక్కు నాకుంది. కాబట్టి నా బ్యాడ్జ్‌ను నిలిపివేయడం బాలల హక్కుల ఉల్లంఘన, దుర్వినియోగం కిందికి వస్తుందని లిసిప్రియ కంగుజం ట్వీట్ చేశారు.

## విద్యుత్ బకాయిలే సమస్య

### గుదిబండగా అక్రమ కనెక్షన్లు



వరంగల్,డిసెంబర్12 పేరురుపోతున్న విద్యుత్ బకాయల కారణంగా సంస్థకు నష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం వరంగల్ రూరల్, అర్బన్‌గా రెండు డివిజన్లుగా విభజించి సేవలు అందిస్తున్నారు. ఈ రెండు డివిజన్‌లలోనే సుమారు నాలుగు లక్షలకుపైగా విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. అత్యధిక ఆదాయం కూడా ఈ రెండు డివిజన్ల నుంచే వస్తుంది. విద్యుత్ ఉద్యోగుల సంఖ్య పెరిగినా ఆదాయ వనరులు పెద్దగా పెరిగిన దాఖలాలు లేకపోవడంతో కంపెనీ పీకల్లోతు నష్టాలతో కాలం నెట్టుకొస్తుంది. పదోన్నతులు కల్పించకుండా ప్రస్తుతమున్న ఇంజినీర్లతోనే కొత్త జిల్లాల్లో సర్దుబాటు చేస్తున్నారు. పని లేని విభాగాలకు సంబంధించిన పోస్టులను రద్దు చేసి సర్దుబాటు చేశారు. పేరుకుపోయిన బకాయిలు వసూలయితేనే సంస్థ మనుగడ సాధ్యమని కొందరు అధికారులు అన్నారు. ఇదిలావుంటే గ్రేటర్ పరిధిలో సుమారు పదివేల వరకు అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు. గత మూడు నెలల కింద డివిజన్ల వారీగా చేసిన సర్వే ఆధారంగా అధికారులకు సుమారు ఆరువేల అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు తేలింది. దీనికి అదనంగా మరో నాలుగు వేల వరకు అక్రమ కనెక్షన్లు ఉంటాయని అంచనాకు వచ్చారు. రెసిడెన్షియల్ నల్లా కనెక్షన్లతో పాటు కమర్షియల్ కనెక్షన్లు కూడా పెద్ద ఎత్తున ఉన్నట్లు వారు గుర్తించారు. పెద్దమొత్తంలో బల్దియా ఆదాయానికి అక్రమ నల్లాలతో గండి పడుతోందని భావిస్తున్న అధికారులు వాటిని క్రమబద్ధీకరించే పక్రియకు శ్రీకారం చుడుతున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమ నల్లాల తొలగింపు పక్రియను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పెద్ద సంఖ్యలో ఉన్న అక్రమ నల్లా కనెక్షన్లను క్రమబద్ధీకరిస్తే కార్పొరేషన్‌కు పెద్దమొత్తంలో ఆదాయం వస్తుందని వారు భావిస్తున్నారు.

## రేపల్లె ఇన్‌ఛార్జిగా ఈపూరి గణెశిశ్

### మండిపడుతున్న మోపిదేవి అనుచరులు

బాపట్ల,డిసెంబర్12 రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ గా ఈపూరి గణెలిష్ ను నియమించడంతో వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటి వరకూ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ రేపల్లె ఇంచార్జ్ గా ఉన్నారు. ఆయన తన కుటుంబసభ్యుల్లో ఒకరికి టిక్కెట్ ఇప్పించాలనుకున్నారు. కానీ కొత్తగా ఈపూరి గణెలిష్ ను ఇంచార్జ్ గా నియమించారు. ఇప్పటి వరకు రేపల్లె వైసీపీ అంటే మోపిదేవి వెంకటరమణ . రమణ అంటే వైసీపీ అన్న విధంగా ఉండేది .వైసీపీ పార్టీలో సెకండ్ లీడర్ అన్న పదమే లేకుండా అప్పటి వరకు మోపిదేవి నాయకత్వం కొనసాగింది. ఒక్క సారిగా ఈపూరు గణెలిష్‌ను నియోజక వర్గం ఇంచార్జ్ గా పార్టీ నియమించడంతో మోపిదేవి అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. మోపిదేవికి అన్యాయం జరిగిందని రోడ్డుపై రాత్రి టైర్లు తగలబెట్టి రాత్రి నరసనకు దిగారు...ఈ రోజు
నియోజకవర్గం లో నామినేట్ పదవులు ఉన్న వారు రేపల్లె పార్టీ ఆఫీస్ లో సమావేశం అయ్యారు...ఇంచార్జ్ గా మోపిదేవి వెంకట రమణనే నియమించాలని డిమాండ్ చేశారు...వైసీపీ ఇంచార్జ్ గా ఈపూరి గణెలిష్ నియామకం పట్ల తమ నిరసనను వ్యక్తం చేస్తూ మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేశారు... రాజీనామా చేసిన వారిలో చైర్మన్లు, ఎంపీపీ,ఎంపీటీసీ, జడ్పీటీసి లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మెంబర్లు ఉన్నారు... మోపిదేవి రమణ అభిమానులు సహితం తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. టీడీపీకి కంచుకోటగా ఉన్న రేపల్లె నియోజకవర్గంలో పాగా వేయాలని వైసీపీ చూస్తుంది. రేపల్లెలో వైసీపీ ఇంతవరకు గెలవలేదు..1983 నుంచి ఇక్కడ టీడీపీ సత్తా చాటుతుంది. 1989, 2004, 2009 ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది?ఇక మిగిలిన అన్నీ సార్లు టీడీపీ గెలిచింది. చివరి రెండు ఎన్నికల్లో రేపల్లెలో టీడీపీదే పైచేయి. 2014, 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి అనగాని సత్యప్రసాద్ గెలుస్తూ వస్తున్నారు..మోపిదేవి వెంకటరమణ ఓడిపోతూ వస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న భట్టి విక్రమార్క



తిరుమల,డిసెంబర్12 తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో భట్టి మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడానికి విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. శ్రీవారి ఆశీస్సులు నిత్యం తెలుగు రాష్ట్రాలపై ఉండాలని తెలంగాణ మంత్రి భట్టి విక్కమార్క తెలిపారు. తెలంగాణ ప్రజలు చరిత్రాత్మకమైన
తీర్పు ఇచ్చారని ప్రశంసించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ నెరవేరుస్తామన్నారు. దేశంలో ఎవరూ ఉచిత కరెంట్ ఆలోచన చేయని రోజుల్లోనే వైఎస్ ఆర్ అమలు చేశారని ప్రశంసించారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పెటెంట్ అని భట్టి చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ 64 సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సేవలందిస్తున్నారు.

## కౌలురైతులను ఎలా గుర్తిస్తారో అని చూశా

### తెలంగాణ ప్రభుత్వంపై కెటిఆర్ సెటైర్లు

హైదరాబాద్,డిసెంబర్12 మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ కొత్త సర్కార్‌పై సెటైర్లు వేశారు. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారో.. పైసలు ఎట్లా వేస్తారో చూద్దామనుకుంటే 6 నెలలు తప్పించుకున్నారుగా? అంటూ 'ఎక్స్' వేదికగా ఎద్దేవా చేశారు. 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి లేనట్టేనా యాసంగికి అని విమర్శలు గుప్పించారు. మళ్లీ ఒక బహిరంగ లేఖ రాస్తాడా ముఖ్యమంత్రి..? అని విమర్శించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే పక్రియను తక్షణమే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా మంగళవారం నుంచిపెట్టుబడి సాయం పంపిణీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగానే రైతుబంధు పంపిణీపై ఆదేశాలిచ్చారు.

## వేర్వేరు ప్రమాదాల్లో టాటా ఏస్ దగ్ధం

### - పొలాల్లోకి దూసుకు పోయిన ఆర్టీసీ బస్

వరంగల్,డిసెంబర్12: వేర్వేరు ప్రమాదాల్లో ఓ వాహనం తగులబడగా, ఓ ఆర్టీసి బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. హనుమకొండ జిల్లా కరుణాపురంలో జాతీయ రహదారిపై టాటాఎస్ వాహనంలో మంటలు చెలరేగాయి. ప్రయాణికులతో వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్షణాల వ్యవధిలో టాటాఎస్ వాహనం నడిరోడ్డుపైనే దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. మరో ఘటనలో వరంగల్ రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని దామెర మండలం ఊరుగొండ గ్రామం సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన వారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 70మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ రాజీనామా

### -ఇంకా ఆమోదించని గవర్నర్ తమిళసై
### -కోర్టులో కేసు ఉండడమే కారణమని భావన



హైదరాబాద్,డిసెంబర్12: టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్థన్ రెడ్డి రాజీనామాను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించలేదు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జనార్ధన్ రెడ్డి సమావేశమైన తరువాత అతడు రాజీనామా చేశారు. రాజీనామాను ఆమోదించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం అని రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రస్తుతం పుదుచ్చేరిలో ఉన్నారని వివరించాయి. జనార్ధన్ రెడ్డి రాజీనామా లేఖ గవర్నర్ పరిశీలనలో ఉందని వెల్లడించాయి. పుదుచ్చేరిలో ఉన్న గవర్నర్‌కు అన్ని వివరాలు పంపించామని పేర్కొన్నాయి. పేపర్ లీకులు అయినప్పుడే నిరుద్యోగుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి గవర్నర్ తమిళసై లేఖ రాశారు. అప్పుడు దానిని డీఓపీటీకి రాష్ట్రపతి అధికారులు పంపించారు. టీఎస్ పీఎస్సీ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని .. ఏం జరిగిందో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి నుంచి లేఖ అందింది. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించకుండా సైలెంట్‌గా ఉండిపోయింది. ఇపుడు ప్రభుత్వం మారగానే టీఎస్-ఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా లేఖ ఇచ్చారు. ఇప్పటికే కోర్టులో పేపర్ లీకు కేసు ఉంది. గతంలో చర్యలు తీసుకునేలా బోర్డును పుర్తిగా రద్దు చేసేలా ముందుకి వెళ్లడమా..? లేదంటే జనార్ధన్ రెడ్డి రాజీనామాను ఆమోదించడమా? అనే దానిపై గవర్నర్ సందిగ్ధంలో ఉన్నారు. రాజీనామా ఆమోదిస్తే పేపర్ లీకు సంగతి అంతేనా అనే ఆలోచనలో గవర్నర్ తమిళి సై ఉన్నారు. లీగల్ ఒపీనియన్ తీసుకోవడంతో పాటు.. ప్రస్తుత రాష్ట్ర సర్కార్ స్టాండ్ తెలుసుకునేందుకు సీఎస్‌కు లేఖ రాసే అవకాశం ఉంది.

## ఫైబర్‌నెట్ కేసు విచారణ

న్యూఢిల్లీ,డిసెంబర్12 ఫైబర్ నెట్ కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 17కు వాయిదా వేసింది. ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ కేసులో 17 ఏపై తీర్పు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈరోజు సుప్రీంలో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం ముందు ÷బైర్ నెట్ కేసు విచారణకు వచ్చింది. స్కిల్ కేసులో 17 ఏపై తీర్పు వెలువరించాల్సి ఉన్నందున ఫైబర్ నెట్ కేసును జనవరి 17కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

ఏఏజీ, డీజీపీలు మాత్రమే ఢిల్లీ, హైదరాబాద్‌లలో విలేకరుల సమావేశం పెట్టి కేసు గురించి మాట్లాడు తున్నారని సిద్ధార్థ లూథ్రా తెలిపారు. కేసు గురించి ఎవరేం మాట్లాడారో అఫిడవిట్ దాఖలు చేయాలని ఇరు తరపు న్యాయవాదులను ఆదేశిస్తూ.. ఇరు వర్గాలు సంయమనం పాటించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది.

# ఈనెల 14న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన శాఖ షేక్ అబ్బుస్ సుభాన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( జనవాహిని న్యూస్):నిరుద్యోగ యువకులకు ఈనేల 14 గురువారం నాడు ఉదయము 10:30 గం%××% లకు " జాబ్ మేళా "ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్బుస్ సుభాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయి మెంట్ కార్యాలయము ప్రభుత్వ ఐ.టి.ఐ. క్యాంపస్,శుబాష్ నగర్ కాలనీ, వికారాబాదు నందు 200 ఉద్యోగముల కొరకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేసేందుకు యువకులు మాత్రమే జాబ్ మేళలో పాల్గొనాలన్నారు. "10వ తరగతి/ ఇంటర్ మరియు డిగ్రీ " అర్హతతో పాటు 18-35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రములో పని చేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ. 20000-30000 జీతం చెల్లించడం జరుగు తుందని, ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము వారు తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎన్నుకొందురని తెలిపారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు శ్రీ మియా సాబ్ 9676047444 కు సంప్రదించవచ్చును. అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆట పోటీలు

**జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( జనవాహిని న్యూస్): మహిళ, పిల్లలు వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో భాగంగా డిసెంబర్ 15 తారీకు ఉదయం 9 గంటలకు స్థానిక బ్లాక్ గ్రౌండ్ వికారాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు నిర్వహించు ఆటల పోటీలు పరుగు పందెం, షార్ట్ పుట్, చెస్ క్యారమ్స్ జావలిన్ త్రో మొదలైనవి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారిని ఆ ప్రకటనలో తెలిపారు.

## క్రిస్మస్ వేడుక ప్రతిభ వంతలకు సత్కారం

**ఈనెల 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ**

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సుధారాణి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనవాహిని న్యూస్ ) : క్రిస్మస్ పండుగ2023 సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ సంబరాలలో వివిధ రంగాలైన సామజిక రంగం,విద్యారంగం,వైద్య రంగం ,సాహిత్యం ,కళారంగం మరియు క్రీడా రంగాలలో ఉత్తమ సేవ /ప్రతిభ కనబరిచిన ప్రతిభా వంతులైన క్రైస్తవ వ్యక్తులను మరియు సంస్థలను తెలంగాణా ప్రభుత్వం సత్కరించనుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకొరకు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ(మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ వారు తెలిపిన రంగాలలో 30 సంవత్సరములకు పైబడి ఉత్తమ సేవ /ప్రతిభ కనబరచిన వ్యక్తులు /సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తుందని తెలిపారు.నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్ ,తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ(మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన,హైదరాబాద్ నందు గల కార్యాలయం నుండి వ్యక్తిగతంగా గాని లేదా %ఇఇఇ.ంఎఎటఎ.అఅ% వెబ్ సైట్ నుండి గాని డౌన్లోడ్ చేసుకొని గాని పొందవచ్చు అని తెలిపారు. పూర్తి చేసిన నామినేషన్ పత్రాలను సంబంధిత జిల్లా మైనారిటీ సంక్షేమా అధికారి కార్యాలయంలో
ఈనెల 13 నుండి 15 వరకు అందజేయాలన్నారు.
ఇతర వివరముల కొరకు 040-2339106 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

# పంచాయతీకి రె(డీ)...!!

**శాసనసభ ఎన్నికల పనితీరు బే ష్**

**అభివృద్ధి సంక్షేమపై దృష్టి పెట్టండి**


**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనవాహిని న్యూస్): జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నాలుగు నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన అధికారులు అందరిని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. మునుముందు గ్రామ పంచాయతీ, యంపి, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించవలసి ఉన్నందున ఇదే స్ఫూర్తితో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులను నిర్వహించాలని ఆకాంక్షించారు. గత రెండున్నర నెలలు




ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించలేక పోయామని, ఇప్పుడు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ వోలు, ఏపీఓలు, ఏపిఎం లతో నర్సరీల నిర్వహణ, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈరోజు నుండి వారం రోజుల పాటు ప్రత్యేక కార్యచరణ చేపట్టి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, రోడ్ల పైన, రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించాలన్నారు. అన్ని మండలాలలో ఎంపీడీవోలు,
ఎంపీఓలు, మున్సిపల్ వార్డులలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా అన్ని ఆవాసాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా త్రాగు నీటిని సరఫరా చేయాలని, వీధి దీపాలు వెలిగే విధంగా పూర్తి బాధ్యతతో పనులు చేపట్టాలన్నారు.హరితహారంలో భాగంగా నిర్వహిస్తున్న నర్సరీలన్నీ బాగుండాలని, అన్ని నర్సరీలలో కేటాయిం చిన లక్ష్యానికి మూడింతలు ఎక్కువ మొత్తంలో మొక్కలు పెంచాలన్నారు. హరితహారంలో ఉపయోగపడే మంచి మొక్కలను పద్ధతి ప్రకారగా పెంచాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించేందుకు, పిచ్చి మొక్కలను తొలగించి సాసరింగ్ చేసి నీరు పోయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో గడ్డి, పిచ్చి మొక్కలను 15 రోజులలో తొలగించాలని ఆదేశించారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మెప్మా అధికారిని ఆదేశించారు. ఆఫీసు సమయంలో నిర్లక్ష్యం వహించకు ండా పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయి




సిబ్బందికి అటెండెన్స్ యాప్ ను పక్కాగా అమలు చేయాలని అన్నారు. జిల్లా అధికారులందరూ ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, క్రింది స్థాయి సిబ్బందితో కూడా పనులు చేయించుకోవాలని సూచిం చారు. ప్రతిరోజు ఎంతమంది సిబ్బంది విధులకు హాజరవు తున్నారు, ఎంతమంది గైర్ హాజరైనారు అటెండెన్స్ యాప్ ద్వారా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిప్యూటీ సీఈఓ సుభాషిని, డిపిఓ తరుణ్ కుమార్, మెప్మా పిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 & ఏపీఏ ఏరియా ల్లో పర్యటించిన డైరెక్టర్లు

పెద్దపల్లి :రామగిరి. బీ (.జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) సింగరేణి రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో డైరెక్టర్( ఆపరేషన్స్) శ్రీ ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) శ్రీ జి. వెంకటేశ్వర్ రెడ్డి లు మంగళవారము పర్యటించారు.

ముందుగా వారు ఏ ఎల్ పి గని నందు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉత్పత్తి,



ఉత్పాదకత, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. అనంతరం ఆర్ జి కోల్ మైన్ పనుల్లో భాగంగా చేపట్టనున్న పనులను, ఓ సి పీ -2 ఉపరితల గనినీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఏ ఎల్ పి, ఓ సీ పీ -2 గనులలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి



లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఆర్ జీ కోల్ మైన్ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా తగిన చర్యలను, ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు.

వారితోపాటు సేఫ్టీ జిఎం( కార్పొరేట్) శ్రీ కె. గురవయ్య, ఆర్జీ-3 జిఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఆర్ జి రీజియన్ సేఫ్టీ జిఎం శ్రీ ఎస్. సాంబయ్య, ఎస్ ఓ టు జి ఎం ఏపీఏ డి. బైద్య, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. నాగేశ్వరరావు, కే .రాజేందర్,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దిన్, సివిల్ డీజీఎం పద్మరాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

**--నాంపల్లి జెడ్పీటీసి ఏవీ రెడ్డి**

నాంపల్లి డిసెంబర్ 12../
మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన నల్లవెల్లి వెంకటయ్య మంగళవారం ఉదయం ఆకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి గారు మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికీ చెందిన పంబాల చంద్రయ్య -పార్వతమ్మ దంపతులు మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న జెడ్పీటిసి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటుగా మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె అబ్బాస్, పసునూరు మాజీ సర్పంచ్ సలువాది రాములు, గ్రామ వార్డు సభ్యులు రంగయ్య, షేక్ జానీ, ధనంజయ చారి, సైదిరెడ్డి, నిరంజన్, పంబాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాలుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు...

**- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**





బండి ఆత్మకూర్. డిసెంబర్ 12. జనవాహిని న్యూస్.మండల పరిధిలోని సంతజుటూరు గ్రామంలో సోమవారం పిచ్చికుక్క చేసిన దాడిలో గ్రామానికి చెందిన తెలుగు వెంకట నాగ కృష్ణ అనే నాలుగు సంవత్సరాల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం తల్లిదండ్రులు హైదరాబాదుకు తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దూదేకుల మౌలాలి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి దృష్టికి తీసుకెళ్లారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హైదరాబాద్ వైద్యాధికారులతో చరవాణిలో మాట్లాడి చిన్నారి బాలుడికి మెరుగైన వైద్య చికిత్సలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా బీద కుటుంబానికి చెందిన వాడు కావడంతో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల నోడల్ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12. జనవాహిని న్యూస్.వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన నోడల్ అధికారుల బృందాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పోలీసు సెక్టోరల్ అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు,డీఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు నోడల్ బృందాలు ఏర్పాటు చేశామని వారికి కేటాయించిన విధులు తు.చ తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆశించారు. పోలింగ్ కన్నా ముందు చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన పనులు తీసుకోవాల్సిన బాధ్యతలపై జిల్లాలో 17 రకాల కమిటీ బృందాలను ఏర్పాటు చేశామని, వారికి అప్పగించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, లా అండ్ ఆర్డర్, ఈవీఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్, ఎలక్ట్రోల్ రోల్స్, కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలు ఏర్పాటు చేశామని సంబంధిత కమిటీలు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పనులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ఎన్నికల సంఘం సూచించిన హ్యాండ్ బుక్కులను క్షుణ్ణంగా చదివి ఆ మేరకు ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.
జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాలలో గ్రౌండ్ లెవెల్ నుండి అన్ని విషయాలను క్షుణ్ణంగా గమనించి ఆయా గ్రామాల్లో శాంతిభద్రతల విషయమై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మీరు విధులు నిర్వహిస్తున్న ప్రదేశాల్లో ఎలాంటి అరాచక సంఘటనలు, కక్షలతో కొట్లాటలు, దౌర్జన్యాలు జరిగే అవకాశాలు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే స్పందించగలమని పేర్కొన్నారు. మీరు గ్రౌండ్ లెవెల్ నుండి వర్క్ పూర్తిస్థాయిలో చేయకపోయినట్లయితే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు.

# సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని కాపాడాలి

## -ఎం.ఎ.గపూర్,ఎఐకేఎస్ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు,కర్నూలు మాజీ ఎమ్మెల్యే




కర్నూలు  రైతు సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వక హామీలు ఇచ్చి కూడా పరిష్కరించని రైతు వ్యతిరేకులు పాలకులుగా ఉన్నారని,వారిని సాగనంపి సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఎఐకేఎస్ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు కర్నూలు మాజీ శాసన సభ్యులు ఎం.ఏ.గఫూర్ పిలుపునిచ్చారు.మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక కొత్త బస్టాండ్,కార్మిక,కర్షక భవన్ లో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎం.ఏ.గఫూర్,ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి,చీఫ్ పాట్రన్ ఆర్జా రామకృష్ణ,సహాయ కార్యదర్శి ఏ. రాజశేఖర్,ట్రెజరర్ జి.రామకృష్ణ మాట్లాడారు.అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమావేశాలు కరువు జిల్లాగా ఉన్న కర్నూలులో జరపడం చాలా గొప్ప విషయం అన్నారు.ఇక్కడ ఒక్కసారి పంట బాగా పండితే,మరో రెండు సార్లు పంట ఎండుతుందన్నారు.అలాంటి చోట సమావేశాలు నిర్వహించడం దేశానికే సమస్యలు చాటి చెప్పడం అన్నారు. సంవత్సర కాలం పాటు ఢిల్లీలో జరిగిన రైతుల ఆందోళన దేశ చరిత్రలోనే ఒక మైలురాయన్నారు.ఆ పోరాటానికి నాయకత్వం వహించిన హనన్ మొల్ల వస్తున్నారన్నారు.రైతు ఉద్యమానికి కార్మిక ఉద్యమం సంపూర్ణ మద్దతును ఇస్తుందన్నారు.విశాఖ ఉక్కు రక్షణకై జరుగుతున్న పోరాటానికి సైతం అఖిలభారత రైతు ఉద్యమం సంపూర్ణ సంఘీభావంగా నిలిచిందన్నారు.ఢిల్లీ పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం మూడు చట్టాలను వెనక్కి తీసుకుంటూ.. గిట్టుబాటు ధర కల్పనకు కట్టుబడి ఉన్నామని,స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి నేటికి సంవత్సరం పూర్తయినా అతి గతి లేదన్నారు.ఎఐకేఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయడం ద్వారా,ప్రజల పోరాటాల శక్తేమిటో ప్రభుత్వాలకు చాటి చెప్పాలన్నారు.చీఫ్ పాట్రన్ ఆర్జా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కర్నూలు జిల్లా కరువు జిల్లాగానే ఉంటోందన్నారు.అనేక చోట్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని,అలాంటి రైతుల కోసం ఏఐకేఎస్ అనేక పోరాటాలు చేస్తుందన్నారు.అందరికీ అవసరమైన వృత్తి వ్యవసాయం అయితే...దాన్ని భుజాన ఎత్తుకున్న రైతు మాత్రం కుదేలవుతున్నాడన్నారు.15న జరిగే రైతుల ప్రదర్శనలో రైతులే కాక అన్నం తినే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం కోరుతూ ఇప్పటికే రెండు రాష్ట్రస్థాయి సదస్సులను నిర్వహించామన్నారు.గత సోమవారం నుండి సాంస్కృతిక,పౌరాణిక, సామాజిక,నృత్య కళారూపాల ప్రదర్శనను కర్నూలు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సాయంత్రం 5-00 గంటల నుండి 8-00గంటల దాకా డిసెంబర్,14వరకు కొనసాగుతాయన్నారు.డిగ్రీ,పీజీ కళాశాలల్లోనూ రైతు సమస్యలపై వ్యాసరచన,వక్తృత్వ పోటీలను కూడా నిర్వహిస్తున్నామన్నారు.

15న కర్నూలులో జరిగే ప్రదర్శనలో ఏడు వేల మంది రైతులు పాల్గొంటారని,బహిరంగ సభకు 8సార్లు ఎంపీగా గెలుపొందిన రైతు ఉద్యమ నాయకుడు హనన్ మొల్లా, ఏఐకేస్ జాతీయ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అశోక్ థావలే,విజుకృష్ణన్ తో పాటు జాతీయ,రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు.దేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా జరుగుతున్న ఐదవ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు.రైతుకు అండగా అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలన్నారు.సమావేశంలో ఆహ్వాన సంఘం సహాయ కార్యదర్శి ఏ.రాజశేఖర్,ట్రెజరర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజారిటీతోగెలిపించుకుందాం

## -డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

డోన్ధర్మవగ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమం ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతం కాటమయ్య, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర హాజర య్యారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...రానున్నఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని,2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలవడం ఖాయమని, నేడు వైసిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మనమందరం చూస్తున్నామని అన్నారు . చివరికి పేదవారికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్ లను సైతం తొలగించారంటే వైసిపి రాక్షస పాలన ఎలా ఉందో ప్రజలందరూ గమనించాలని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో మహాశక్తి క్రింద ఆడబిడ్డనిద్ది పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, దీపం పథకం క్రింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం పథకం క్రింద బడికివెళ్లే పిల్లలు ఎంతమంది ఉంటే ఎంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం క్రింద రైతుకు సంవత్సరానికి 20000 రూపాయలు, యువ గళం క్రింద 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి క్రింద నెలకు 3000 రూపాయలు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, బిసిలకు రక్షణ చట్టం అమలవుతుంది అని ప్రజలకు వివరించారు.పెద్దపూదేళ్ళ గ్రామ నాయకులు యూనిట్ ఇంచార్జ్ పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి ఉపాధ్యక్షులు కాంతరెడ్డి, హెు సురు రంగారెడ్డి, రామాంజనేయులు చౌదరి,



రాంమోహన్, బాలు, గోవిందు, వెంకటెష్, చంద్రారెడ్డి, మంగలి హరి, ఈడిగ హరి, వేంకటేష్, హరినాథ్, రామలింగేశ్వర రెడ్డి,రామదాసు,సీతారాముడు, కొండన్న, పాల్గొన్నఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, అడ్వకేట్ హారుణ్ తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వంపై కన్నెర్ర చేసిన అంగన్వాడీలు, సమస్యలు పరిష్కరించకుంటే పతనం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరిక

## -సిఐటియు

డోన్  అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట టెంటు వేసి సమ్మెను ప్రారంభించారు.సమస్యలు పరిష్కరించకుంటే 2024లో పతనం తప్పదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. షేభారాణి, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,పట్టణ,మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, పి.రామాంజనేయులు, కోశాధికారి నాగమద్దయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి,సుమలత,నాగలక్ష్మి, గుల్జార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.200 మంది టీచర్లు ఆయాలు మినీ వర్కర్లు పాల్గొన్నారు.అంగన్వాడీల నిరవధిక సమ్మెకు యుటీఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు,జిల్లా నాయకులు బి.మాణిక్యం శెట్టి,బి.వై.సుబ్బరాయుడు, సుంకన్న,సుమన్,శంషాద్ బేగం,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, విశ్వేశ్వరయ్య,ఆవాజ్ కమిటీ నాయకులు అక్బర్ బాషా,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు హబీబ్ భాష,నక్కిహరి నిరసన శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.గర్భవతులు,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుకనీసవేతనాలుకూడా చెల్లించడం లేదని.నిరంతరం నిత్యావసరసరుకులధరలు,పెట్రోల్,డీజల్,గ్యాస్,ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతూ ఉన్నాయని,వేతనాలు మాత్రం పెరగడం



లేదని.అంగన్వాడి వర్కర్లు మిని వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని.అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.తెలం గాణా కంటే రూ.1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని,2022 లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో గ్రాట్యూటీ అమలు చెయ్యటం లేదన్నారు.గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని.ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటం లేదన్నారు.అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్ల తెచ్చారని.ఫోన్లు సక్రమంగా పని చెయ్యటం లేదని,ఏజెన్సీ,మారుమూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటం లేదని.దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారన్నారు.ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక రకాలుగా ఆందోళనలు చేసినా అధికారులతో చర్చలు జరిపినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.ఈ నేపథ్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం డిశంబర్ 12 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని అన్ని కార్మిక



సంఘాలు నిర్ణయించాయి అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో యశోద,మంజుల, లక్ష్మీస్వరి,సుభద్ర,విజయలక్ష్మి, శ్రీలత,సుభాషిని,కుళ్లాయమ్మ తదితర అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# రూ.50 కోట్లతో శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి క్షేత్రాభివృద్ధి

**-ఆర్.ఎస్ రంగాపురంలో నిర్మించే ఆలయ ముఖ ద్వార పనుల పరిశీలన.**

**-జాతీయ రహదారి, ఆలయ ముఖద్వారం నిర్మాణంతో దుకాణదారులకు ఇబ్బంది కలిగించం.**

**-ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.**




బేతంచెర్ల  మండల పరిధిలో రూ.50 కోట్లతో శ్రీ మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. మంగళవారం ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలో రూ.2.75 కోట్లతో గ్రానైట్ తో నిర్మించనున్న ఆలయ ముఖ ద్వార పనులకు సంబంధించి ఆయన అధికారులతో సమీక్షించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేస్తుండడం, జాతీయ నిర్మాణం చేపడుతుండడం వల్ల రహదారిని ఆనుకుని ఉన్న దుకాణదారుల ఉపాధికి ఎటువంటి ఇబ్బంది రానీయమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భరోసా ఇచ్చారు. దైవ కార్యమైన ఆలయ ముఖద్వార స్తంభాలను ఏర్పాటు చేయడంలో భాగంగా ఇప్పటికే సామాగ్రిని సిద్ధం చేసుకున్న నేపథ్యంలో త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తద్వారా స్థానికులు, దుకాణదారులకు లాభమే తప్ప నష్టముండదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దలేటి స్వామి ఆలయ ఈవో పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ బకాసురులపై కేసు నమోదు చేయాలి

## -సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ.




కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు రంగనాయకులు మాట్లాడుతూ.... నంది కొట్కూరు రోడ్డు మిలిటరీ కాలని దగ్గర సర్వే నెంబరు 207లో ప్రభుత్వ భూమిని చదును చేసి ఫ్లాట్లు వేసి  అమ్ముతున్న పంచాయతీ అర్బన్ డెవలప్మెంట్.(కూడా ) అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. గుంటూరు జాతీయ రహదారి రోడ్డు పక్కనే గార్గేయపురం 603.563. సర్వే నెంబర్ల లో చెరువు భూమి కబ్జా చేసి లే అవుట్ వేసి ప్లాట్స్ అమ్ము తున్నారు పక్కనే ప్రకృతి అందాలు కమనీయం వున్న గుట్టలు బంజరు భూములు వందల యకరాలు కబ్జా చేసి వెంచర్లు వేసి సొమ్ము చేసుకుంటున్న నిమ్మకు నీరెత్తి ఉంటున్న  అధికారులు సిటీలో పార్కులు, కాలువలు, కట్టలు, కుంటలు, చెరువులు, కబ్జాలు వార్త ఆఫీస్ దగ్గర కుంట భూములు కుంట కట్ట కబ్జా చేసి భవనాలు కట్టుకున్న పట్టించుకోని వైనం అధికారుల ది కబ్జాదారులు రౌడీలు రాజకీయ నాయకులు రెవిన్యూ రిజిస్ట్రేషన్, మున్సపాలిటీల్లో, అధికారులు అందరు రియల్ ఎస్టేట్స్ బడా వ్యాపారులు అందరు కలిసి పోయి  కోట్ల ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు  దోచుకుంటున్నారు. కర్నూలు నంద్యాల రోడ్డు పక్కనే బి తాండ్రపాడు,చెరువు గజ్జ చేసి లేవుటు వేసి ఫ్లాట్లు అమ్ముకున్న,పట్టించుకున్న పాపాన ఇప్పటిదాకా వారి పైన కూడా ఎటువంటి చర్య లేదు,  సామాన్యులు భుబకాసురులు మారుతున్నారు అని అన్నారు. కర్నూలు నుండి గుంటూరు హైవే పనులకు కాంట్రాక్టర్లు కూడా మట్టి తమ రోడ్డు పని కోసం మట్టి ప్రభుత్వ భూముల్లో తోగి ఆ భూమి సదును అయిన తర్వాత  బకాసురుల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. ఇటు కాంట్రాక్టర్ మట్టి కొనాల్సిన పనిలేదు. అటు రాజకీయ భూ బకాసురులకు భూమి చదును చేసుకోవాల్సిన పనిలేదు  కనుక  ప్రజా తిరుగుబాటు రావాలి బూర్జువా రాజకీయ నాయకులు ఏ స్థాయిలో ఉన్న ఏ పదవిలో ఉన్న అలాంటి వారికి అధికారులు వత్తాసు పలికి తొత్తులుగా మారి అధికార దుర్నియోగం చేస్తూ ఉందరు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దీనిపైన విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకొని గబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని అన్నారు దీనిపైన చర్యలు  చేపట్టకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ. నగర కార్యదర్శి. బి. వెంకటస్వామి. నాయకులు. సాయి. రాజు. నారాయణ. అడవి రాజు. తది తరులు పాల్గొన్నారు.


# మందుబాబులకు తెలంగాణ సర్కార్ షాక్?

హైదరాబాద్: మందు బాబులకు షాక్ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోందా?. గత ప్రభుత్వాల నిర్ణయాలపై వరుస సమీక్షలతో గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ దిశగా అధికార యంత్రాంగంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సంకేతాలు అందుతున్నాయి.

ఈ క్రమంలో..తెలంగాణ వ్యాప్తంగా బెల్ట్ షాపుల మూసివేతకు తెలంగాణ సర్కార్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అలాగే.. వైన్ షాపుల లిక్కర్ సేలింగ్ సమయాన్ని సైతం కుదించే దిశగా సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. తెలంగాణ వ్యాప్తంగా 2,620 బెల్ట్ షాపులు ఉన్నాయి.




## త్వరలోనే వన్‌ప్లస్ 12 లాంఛ్.. ఫీచర్లివే..




వన్‌ప్లస్ లవర్స్ ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న వన్‌ప్లస్ 12 మొబైల్ త్వరలోనే ఇండియన్ మార్కెట్‌లో రిలీజ్ అవ్వబోతోంది. వన్‌ప్లస్ నుంచి రాబోతున్న లేటెస్ట్ ఫ్లాగ్‌షిప్ మొబైల్ అవ్వడంతో దీని ఫీచర్లపై ఎన్నో అంచనాలు ఉన్నాయి.ఈ ఫోన్ ఎలా ఉండబోతుందంటే..
ఆండ్రాయిడ్ ఫోన్స్‌లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌గా వన్‌ప్లస్ పాపులర్ అయింది. ఆండ్రాయిడ్ ప్రీమియం సెగ్మెంట్‌లో శాంసంగ్ తర్వాత వన్‌ప్లస్ మొబైల్స్‌కే సేల్స్ ఎక్కువ. అయితే వన్‌ప్లస్ రీసెంట్ స్మార్ట్ ఫోన్ వన్‌ప్లస్ 12.. ఇటీవలే చైనాలో లాంఛ్ అయింది. వచ్చే నెలలో ఈ ఫోన్ ఇండియన్ మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇది మిడ్ రేంజ్ బడ్జెట్‌లో ఉండబోతోంది.వన్‌ప్లస్ 12 మొబైల్ లో క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌ను వాడారు. ఇది ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కలర్ ఓఎస్ 14 వెర్షన్ పై పని చేస్తుంది. ఇందులో 6.82-ఇంచెస్ ఎల్‌టీపీఓ ఓఎల్ఈడీ 2కే డిస్ ప్లే ఉంటుంది. ఈ స్క్రీన్ 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ స్మార్ట్ ఫోన్‌లో 12జీబీ, 24 జీబీ ర్యామ్ వెర్షన్స్, 1 టీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఆప్షన్స్ ఉన్నాయి

# మార్కెట్లోకి కైనెటిక్ ఈ-స్కూటర్ జులు..

**సింగిల్ చార్జింగ్‌తో 104 కి.మీ ప్రయాణించొచ్చు.**




ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ కైనెటిక్ గ్రీన్ భారత్ మార్కెట్లో న్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ జులు ఆవిష్కరించింది.దీని ధర రూ.94,900 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించారు. దీనికి ఫేమ్-2 సబ్సిడీ అందుబాటులో ఉంటుంది. ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. ఓలా ఎస్1 (%ూశ్రీఖ ూ%1) స్కూటర్లతో పోటీ పడుతుంది. వచ్చేనెల నుంచి ఈ-స్కూటర్ల డెలివరీ ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు. కైనెటిక్ నుంచి మార్కెట్లోకి వచ్చిన నాలుగో ఎలక్ట్రిక్ స్కూటర్ జులు. ఇంతకుముందు జింగ్ హెచ్ హెచ్ఎస్, జింగ్ జూమ్, కైనెటిక్ గ్రీన్ ఫ్లెక్స్ స్కూటర్లు మార్కెట్లోకి ఎంటరయ్యాయి.సింగిల్ చార్జింగ్‌తో 104 కి.మీ దూరం ప్రయాణిస్తుంది జులు (%ఙబశ్రీబ%). ఇందులో 2.27 కిలోవాట్ల లిథియం అయాన్ బ్యాటరీ ఇన్‌స్టల్ చేస్తారు. ఇందులో 2.1 కిలోవాట్ల బీఎల్డీసీ ఎలక్ట్రిక్ మోటార్ ఉంటుంది. గరిష్టంగా గంటకు 60 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. 15-యాంప్స్ సాకెట్‌తో అర్ధగంటలో 80 శాతం బ్యాటరీ చార్జింగ్ అవుతుంది. రాత్రంతా చార్జింగ్‌కు వీలు కల్పించే ఆటో కటాఫ్ ఫీచర్‌తోపాటు రేర్‌లో చార్జింగ్ పోర్ట్ ఉంటుంది. ఆయిల్ కూలింగ్ టెక్నాలజీతో అత్యంత సేఫ్టీ, ఎఫిషియెంట్ థర్మల్ మేనేజ్మెంట్ ఆప్షన్ కావాలంటే మరో రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటది.ఫ్రంట్‌లో టెలిస్కోపిక్ ఫోర్క్స్, రేర్‌లో డ్యుయల్ షాక్ అబ్జార్బర్స్ ఉంటాయి. బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్స్‌తోపాటు 10 అంగుళాల వీల్స్ ఉంటాయి. రీజనరేటివ్ బ్రేకింగ్‌కు స్కూటర్ మద్దతుగా ఉంటుంది. సింపుల్ ఎల్‌సీడీ యూనిట్, ఎల్ఈడీ డీఆర్ఎల్, స్టోరేజీ స్పేస్ బిహైండ్ ఆప్రాన్ ఉంటాయి. జులు ఎలక్ట్రిక్ స్కూటర్ 1830 ఎంఎం పొడవు, 1135 ఎంఎం ఎత్తు, 715 ఎంఎం వెడల్పు ఉంటుంది. దీని బరువు 93 కిలోలు. ఈ స్కూటర్ పేలోడ్ కెపాసిటీ 150 కిలోలు. ఇది ఆరు కలర్ ఆప్షన్లు %--% పిక్సెల్ వైట్, ఇన్‌స్టా ఆరెంజ్, యూ-ట్యూబ్ రెడ్, బ్లాక్ ఎక్స్, ఎఫ్‌బీ బ్లూ, క్లౌడ్ గ్రే కలర్స్‌లో లభిస్తుంది.

# హైదరాబాద్‌లో ఆస్తులు అమ్మనున్న టాప్ ఐటీ కంపెనీ..?




టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతున్న కాగ్నిజెంట్.. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. సాధారణంగా కాస్ట్‌కటింగ్ పేరిట టెక్ సంస్థలు ఉద్యోగాల్లో కోత విధిస్తూ ఖర్చు తగ్గించుకుంటున్న సంగతి తెలిసిందే.దాంతోపాటు కాగ్నిజెంట్ ఆస్తులను సైతం విక్రయించాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

కాగ్నిజెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్, చెన్నైలోని తన ఆస్తులను విక్రయించడానికి సిద్ధంగా ఉందని సమాచారం. ఇది నాన్-కోర్ రియల్ ఎస్టేట్ ద్వారా నగదు సంపాదించడానికి సహకరిస్తుందని తెలిసింది.

మీడియా కథనాల ప్రకారం.. రెండు సంవత్సరాల్లో రూ.3300 కోట్లు ఆదా చేసే లక్ష్యంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కంపెనీ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని 10 ఎకరాల క్యాంపస్‌ను, చెన్నైలోని సిరుసేరిలో 14 ఎకరాల క్యాంపస్‌ను విక్రయించాలని యోచిస్తోంది. రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా తన వర్క్‌స్పేస్‌ను తగ్గించుకుని, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి హైబ్రిడ్ వర్క్ కల్చర్‌ను ఎంచుకుంది.
టెక్ కంపెనీలు మారుతున్న వర్క్‌కల్చర్‌కు అనుగుణంగా హైబ్రిడ్‌వర్క్ మోడల్‌ను అనుసరిస్తున్నాయి. వివిధ నగరాల్లోని కార్యకలాపాలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాగ్నిజెంట్ ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. అయితే కంపెనీ మాత్రం ఈ వార్తలపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.
ఇటీవల ఐటీ సేవల రంగంలోని కంపెనీలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా క్లయింట్‌లు ఖర్చులు తగ్గించుకుంటున్నారు. వారి వ్యాపారాల్లో జనరేటివ్ ఏఐను ఉపయోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి కాగ్నిజెంట్‌లో 3,46,600 మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ నికర లాభం 16 శాతం క్షీణించి 525 మిలియన్లకు చేరుకుంది. ఆదాయం దాదాపు 4.89 బిలియన్ డాలర్లుగా ఉందని కంపెనీ వెల్లడించింది.




# రాజు ఎక్కడైనా రాజే!

**టాప్‌లో కింగ్ కోహ్లి**

రన్‌మెషీన్, రికార్డుల రారాజు.. టీమిండియా సూపర్‌స్టార్... విరాట్ కోహ్లి.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తన అద్భుత ఆట తీరుతో ఆధునిక క్రికెట్ ప్రపంచాన్ని ఏలుతున్న మకుటం లేని మహారాజు..

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న ఈ ఢిల్లీ బ్యాటర్.. గూగుల్ 25 ఏళ్ల చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. నెట్ ప్రపంచంలో అతిపెద్ద సెర్చ్ ఇంజన్ అయిన గూగుల్‌లో అత్యధికసార్లు సెర్చ్ చేయబడిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు.టాప్‌లో కింగ్ కోహ్లి ఈ విషయాన్ని గూగుల్ అధికారికంగా వెల్లడించింది. తన 25 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంది. ఇక అత్యధిక మంది వెదికిన క్రికెటర్ల జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో నిలవగా.. అత్యధికసార్లు సెర్చ్ చేయబడిన అథ్లెట్‌గా పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో నిలిచాడు.అథ్లెట్ల జాబితాలో రొనాల్డోఅదే విధంగా మోస్ట్ సెర్చ్‌డ్ స్పోర్ట్ జాబితాలో ఫుట్‌బాల్ టాప్ ర్యాంకు సొంతం చేసుకుంది.

కాగా 35 ఏళ్ల విరాట్ కోహ్లి ఇప్పటికే క్రికెట్‌లో ఎన్నో అరుదైన ఘనతలు సాధించాడు. సొంతగడ్డపై వరల్డ్‌కప్-2023 సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ పేరిట వన్డేల్లో ఉన్న సెంచరీల రికార్డును బద్దలు కొట్టాడు. యాభై ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక సెంచరీ(50)లు చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు.

## ఐదు రోజుల్లో రూ.20 వేలకోట్ల సంపాదన..!




గడచిన వారంలో స్టాక్‌మార్కెట్ల ర్యాలీతో పాటు అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు భారీగా పెరిగాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు లాభాలను ఆర్జించారు. హిండెన్‌బర్గ్ నివేదికతో కుప్పకూలిన స్టాక్‌లు తిరిగి మార్కెట్ జీవితకాల గరిష్టాలను తాకింది. దాంతో అదానీ స్టాక్‌ల్లో సైతం మంచి ర్యాలీ కనిపించింది. కేవలం ఐదు రోజుల్లోనే అదానీ స్టాక్స్ దాదాపు 65 శాతం పెరగడంతో అటు గ్రూప్ కంపెనీలకు, ఇటు మదుపరులకు కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. అదానీ గ్రూప్ కంపెనీల పెరుగుదల కారణంగా.. అందులో పెద్ద ఇన్వెస్టర్లుగా ఉన్న ఎల్‌ఐసీ, జీక్యూజీ పార్ట్‌నర్స్ రూ.19,500 కోట్లకు పైగా లాభాన్ని సంపాదించారు. సెప్టెంబర్ త్రైమాసికం డేటా ప్రకారం జీక్యూజీ పార్ట్‌నర్స్ అదానీ గ్రూప్‌లోనిఆరు కంపెనీల్లో వాటాలను కలిగి ఉన్నారు. జీక్యూజీ పెట్టుబడుల విలువ 28 శాతం అంటే రూ.7,287 కోట్లు పెరిగి రూ.32,887 కోట్లకు చేరింది. అదానీ గ్రూప్‌లోని ఏడు షేర్లలో ఎల్‌ఐసీ వాటాల విలువ రూ.12,234 పెరిగి రూ.58,017 కోట్లకు ఎగబాకింది. హిండెన్ బర్గ్ ఆరోపణల వల్ల ఏర్పడిన సంక్షోభం సమయంలో జీక్యూజీ అదానీకి చెందిన నాలుగు కంపెనీల్లో రూ.15,446 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. వీటిలో అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలు ఉన్నాయి. దీని తర్వాత అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ కంపెనీల్లో కూడా వాటాల కొనుగోలు చేసింది.ఇక బీమా దిగ్గజం ఎల్‌ఐసీ ఏసీసీ మినహా అన్ని అదానీ కంపెనీల్లో వాటాలు కలిగి ఉంది. గతవారం అమెరికా హిండెన్ బర్గ్ ఆరోపణలను తోసిపుచ్చుతూ.. అదానీకి క్లీన్ చిట్ ఇవ్వటంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. అదానీకి చెందిన పది లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.3.14 లక్షల కోట్లు పెరిగి మొత్తంగా రూ.14.36 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు అత్యధికంగా 65 శాతం పెరుగుదలను నమోదు చేశాయి.

## నేటినుంచి వన్డే, టీ20ల్లో కొత్త రూల్స్..


**బౌలింగ్ టీంపై భారీ ఎఫెక్ట్?**




నేటి (డిసెంబర్ 12) నుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త క్రికెట్ రూల్ ట్రయల్ ప్రారంభం కానుంది. ఈ నియమానికి 'స్టాప్ క్లాక్' అని పేరు పెట్టారు.ఈ నిబంధన ప్రవేశంతో, ఓవర్ ముగిసిన తర్వాత ఫీల్డింగ్ జట్టు ఎక్కువ సమయం వృధా చేయలేరు. ఈ నిబంధన కేవలం తెల్ల బంతితో ఆడే క్రికెట్ ఫార్మాట్‌లో మాత్రమే వర్తిస్తుంది. అంటే, టెస్టు క్రికెట్‌లో ఈ నిబంధనను ప్రవేశపెట్టరు.ఈరోజు ప్రారంభం కానున్న ఇంగ్లండ్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్‌లో తొలిసారిగా ఈ నిబంధనను అమలు చేయనున్నారు. వచ్చే 6 నెలల పాటు వివిధ టీ20 సిరీస్‌లలో ఈ నిబంధనను అమలు చేయనున్నారు. ఇది ఆటపై ప్రతికూల ప్రభావం చూపకుండా, ప్రయోజనాలు కలిగి ఉంటే, అది %a20, ూణ×%లో శాశ్వతంగా చేయనున్నారు.
స్టాప్ క్లాక్ రూల్ అంటే ఏమిటి?
ఈ నిబంధన ప్రకారం, ఒక ఓవర్ ముగిసిన 60 సెకన్లలోపు బౌలింగ్ జట్టు రెండో ఓవర్ వేయడానికి సిద్ధంగా ఉండాలి. ఒక ఓవర్ ముగిసిన వెంటనే, థర్డ్ అంపైర్ వాచ్ ప్రారంభమవుతుంది. ఈ గడియారం స్టేడియంలోని పెద్ద స్క్రీన్‌పై నడుస్తూనే ఉంటుంది. బౌలింగ్ చేసే జట్టు 60 సెకన్లలోపు రెండవ ఓవర్‌ను ప్రారంభించకపోతే, ఒక ఇన్నింగ్స్‌లో రెండుసార్లు ఇలా చేసినందుకు జరిమానా ఉండదు. అయితే, ఇది మూడోసారి జరిగితే, బౌలింగ్ జట్టుపై 5 పరుగుల పెనాల్టీ విధించబడుతుంది. అంటే బ్యాటింగ్ చేసే జట్టుకు అదనంగా 5 పరుగులు ఇవ్వనున్నారు.




## త్వరలోనే వన్‌ప్లస్ 12 లాంఛ్.. ఫీచర్లివే..




వన్‌ప్లస్ లవర్స్ ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న వన్‌ప్లస్ 12 మొబైల్ త్వరలోనే ఇండియన్ మార్కెట్‌లో రిలీజ్ అవ్వబోతోంది. వన్‌ప్లస్ నుంచి రాబోతున్న లేటెస్ట్ ఫ్లాగ్‌షిప్ మొబైల్ అవ్వడంతో దీని ఫీచర్లపై ఎన్నో అంచనాలు ఉన్నాయి.ఈ ఫోన్ ఎలా ఉండబోతుందంటే.. ఆండ్రాయిడ్ ఫోన్స్‌లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌గా వన్‌ప్లస్ పాపులర్ అయింది. ఆండ్రాయిడ్ ప్రీమియం సెగ్మెంట్‌లో శాంసంగ్ తర్వాత వన్‌ప్లస్ మొబైల్స్‌కే సేల్స్ ఎక్కువ. అయితే వన్‌ప్లస్ రీసెంట్ స్మార్ట్ ఫోన్ వన్‌ప్లస్ 12.. ఇటీవలే చైనాలో లాంఛ్ అయింది. వచ్చే నెలలో ఈ ఫోన్ ఇండియన్ మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇది మిడ్ రేంజ్ బడ్జెట్‌లో ఉండబోతోంది.వన్‌ప్లస్ 12 మొబైల్ లో క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌ను వాడారు. ఇది ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కలర్ ఓఎస్ 14 వెర్షన్ పై పని చేస్తుంది. ఇందులో 6.82-ఇంచెస్ ఎల్‌టీపీఓ ఓఎల్‌ఈడీ 2కే డిస్ ప్లే ఉంటుంది. ఈ స్క్రీన్ 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ స్మార్ట్ ఫోన్‌లో 12జీబీ, 24 జీబీ ర్యామ్ వెర్షన్స్, 1 టీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఆప్షన్స్ ఉన్నాయి

# మార్కెట్లోకి కైనెటిక్ ఈ-స్కూటర్ జులు..

## సింగిల్ చార్జింగ్‌తో 104 కి.మీ ప్రయాణించొచ్చు.




ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ కైనెటిక్ గ్రీన్ భారత్ మార్కెట్లో న్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ జులు ఆవిష్కరించింది.దీని ధర రూ.94,900 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించారు. దీనికి ఫేమ్-2 సబ్సిడీ అందుబాటులో ఉంటుంది. ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. ఓలా ఎస్1 (%ాశ్రీఖ ా%1) స్కూటర్లతో పోటీ పడుతుంది. వచ్చేనెల నుంచి ఈ-స్కూటర్ల డెలివరీ ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు. కైనెటిక్ నుంచి మార్కెట్లోకి వచ్చిన నాలుగో ఎలక్ట్రిక్ స్కూటర్ జులు. ఇంతకుముందు జింగ్ హెచ్ హెచ్‌ఎస్, జింగ్ జూమ్, కైనెటిక్ గ్రీన్ ఫ్లెక్స్ స్కూటర్లు మార్కెట్లోకి ఎంటరయ్యాయి.సింగిల్ చార్జింగ్‌తో 104 కి.మీ దూరం ప్రయాణిస్తుంది జులు (%గ్గబశ్రీబ%). ఇందులో 2.27 కిలోవాట్ల లిథియం అయాన్ బ్యాటరీ ఇన్‌స్టల్ చేస్తారు. ఇందులో 2.1 కిలోవాట్ల బీఎల్డీసీ ఎలక్ట్రిక్ మోటార్ ఉంటుంది. గరిష్టంగా గంటకు 60 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. 15-యాంప్స్ సాకెట్‌తో అర్ధగంటలో 80 శాతం బ్యాటరీ చార్జింగ్ అవుతుంది. రాత్రంతా చార్జింగ్‌కు వీలు కల్పించే ఆటో కటాఫ్ ఫీచర్‌తోపాటు రేర్‌లో చార్జింగ్ పోర్ట్ ఉంటుంది. ఆయిల్ కూలింగ్ టెక్నాలజీతో అత్యంత సేఫ్టీ, ఎఫిషియెంట్ థర్మల్ మేనేజ్మెంట్ ఆప్షన్ కావాలంటే మరో రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటది.ఫ్రంట్‌లో టెలిస్కోపిక్ ఫోర్క్స్, రేర్‌లో డ్యుయల్ షాక్ అబ్జార్బర్స్ ఉంటాయి. బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్స్‌తోపాటు 10 అంగుళాల వీల్స్ ఉంటాయి. రీజనరేటివ్ బ్రేకింగ్‌కు స్కూటర్ మద్దతుగా ఉంటుంది. సింపుల్ ఎల్‌సీడీ యూనిట్, ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్, స్టోరేజీ స్పేస్ బిహైండ్ ఆప్రాన్ ఉంటాయి. జులు ఎలక్ట్రిక్ స్కూటర్ 1830 ఎంఎం పొడవు, 1135 ఎంఎం ఎత్తు, 715 ఎంఎం వెడల్పు ఉంటుంది. దీని బరువు 93 కిలోలు. ఈ స్కూటర్ పేలోడ్ కెపాసిటీ 150 కిలోలు. ఇది ఆరు కలర్ ఆప్షన్లు %--% పిక్సెల్ వైట్, ఇన్‌స్టా ఆరెంజ్, యూ-ట్యూబ్ రెడ్, బ్లాక్ ఎక్స్, ఎఫ్‌బీ బ్లూ, క్లౌడ్ గ్రే కలర్స్‌లో లభిస్తుంది.

# హైదరాబాద్‌లో ఆస్తులు అమ్మనున్న టాప్ ఐటీ కంపెనీ..?




టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతున్న కాగ్నిజెంట్.. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. సాధారణంగా కాస్ట్‌కటింగ్ పేరిట టెక్ సంస్థలు ఉద్యోగాల్లో కోత విధిస్తూ ఖర్చు తగ్గించుకుంటున్న సంగతి తెలిసిందే.దాంతోపాటు కాగ్నిజెంట్ ఆస్తులను సైతం విక్రయించాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

కాగ్నిజెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్, చెన్నైలోని తన ఆస్తులను విక్రయించడానికి సిద్ధంగా ఉందని సమాచారం. ఇది నాన్-కోర్ రియల్ ఎస్టేట్ ద్వారా నగదు సంపాదించడానికి సహకరిస్తుందని తెలిసింది.

మీడియా కథనాల ప్రకారం.. రెండు సంవత్సరాల్లో రూ.3300 కోట్లు ఆదా చేసే లక్ష్యంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కంపెనీ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని 10 ఎకరాల క్యాంపస్‌ను, చెన్నైలోని సిరుసేరిలో 14 ఎకరాల క్యాంపస్‌ను విక్రయించాలని యోచిస్తోంది. రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా తన వర్క్‌స్పేస్‌ను తగ్గించుకుని, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి హైబ్రిడ్ వర్క్ కల్చర్‌ను ఎంచుకుంది.

టెక్ కంపెనీలు మారుతున్న వర్క్‌కల్చర్‌కు అనుగుణంగా హైబ్రిడ్‌వర్క్ మోడల్‌ను అనుసరిస్తున్నాయి. వివిధ నగరాల్లోని కార్యకలాపాలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాగ్నిజెంట్ ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. అయితే కంపెనీ మాత్రం ఈ వార్తలపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ఇటీవల ఐటీ సేవల రంగంలోని కంపెనీలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా క్లయింట్‌లు ఖర్చులు తగ్గించుకుంటున్నారు. వారి వ్యాపారాల్లో జనరేటివ్ ఏఐను ఉపయోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి కాగ్నిజెంట్‌లో 3,46,600 మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ నికర లాభం 16 శాతం క్షీణించి 525 మిలియన్లకు చేరుకుంది. ఆదాయం దాదాపు 4.89 బిలియన్ డాలర్లుగా ఉందని కంపెనీ వెల్లడించింది.




# రాజు ఎక్కడైనా రాజే!


## టాప్‌లో కింగ్ కోహ్లి

రన్‌మెషీన్, రికార్డుల రారాజు.. టీమిండియా సూపర్‌స్టార్... విరాట్ కోహ్లి.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తన అద్భుత ఆట తీరుతో ఆధునిక క్రికెట్ ప్రపంచాన్ని ఏలుతున్న మకుటం లేని మహారాజు..

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న ఈ ఢిల్లీ బ్యాటర్.. గూగుల్ 25 ఏళ్ల చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. నెట్ ప్రపంచంలో అతిపెద్ద సెర్చ్ ఇంజన్ అయిన గూగుల్‌లో అత్యధికసార్లు సెర్చ్ చేయబడిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు.టాప్‌లో కింగ్ కోహ్లి ఈ విషయాన్ని గూగుల్ అధికారికంగా వెల్లడించింది. తన 25 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంది. ఇక అత్యధిక మంది వెదికిన క్రికెటర్ల జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో నిలవగా.. అత్యధికసార్లు సెర్చ్ చేయబడిన అథ్లెట్‌గా పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో నిలిచాడు.అథ్లెట్ల జాబితాలో రొనాల్డోఅదే విధంగా మోస్ట్ సెర్చెడ్ స్పోర్ట్ జాబితాలో ఫుట్‌బాల్ టాప్ ర్యాంకు సొంతం చేసుకుంది.

కాగా 35 ఏళ్ల విరాట్ కోహ్లి ఇప్పటికే క్రికెట్‌లో ఎన్నో అరుదైన ఘనతలు సాధించాడు. సొంతగడ్డపై వరల్డ్‌కప్-2023 సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ పేరిట వన్డేల్లో ఉన్న సెంచరీల రికార్డును బద్దలు కొట్టాడు. యాభై ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక సెంచరీ(50)లు చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు.

## ఐదు రోజుల్లో రూ.20 వేలకోట్ల సంపాదన..!




గడచిన వారంలో స్టాక్‌మార్కెట్ల ర్యాలీతో పాటు అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు భారీగా పెరిగాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు లాభాలను ఆర్జించారు. హిండెన్‌బర్గ్ నివేదికతో కుప్పకూలిన స్టాక్‌లు తిరిగి మార్కెట్ జీవితకాల గరిష్ఠాలను తాకింది. దాంతో అదానీ స్టాక్‌ల్లో సైతం మంచి ర్యాలీ కనిపించింది. కేవలం ఐదు రోజుల్లోనే అదానీ స్టాక్స్ దాదాపు 65 శాతం పెరగడంతో అటు గ్రూప్ కంపెనీలకు, ఇటు మదుపరులకు కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. అదానీ గ్రూప్ కంపెనీల పెరుగుదల కారణంగా.. అందులో పెద్ద ఇన్వెస్టర్లుగా ఉన్న ఎల్‌ఐసీ, జీక్యూజీ పార్ట్‌నర్స్ రూ.19,500 కోట్లకు పైగా లాభాన్ని సంపాదించారు. సెప్టెంబర్ త్రైమాసికం డేటా ప్రకారం జీక్యూజీ పార్ట్‌నర్స్ అదానీ గ్రూప్‌లోనిఆరు కంపెనీల్లో వాటాలను కలిగి ఉన్నారు. జీక్యూజీ పెట్టుబడుల విలువ 28 శాతం అంటే రూ.7,287 కోట్లు పెరిగి రూ.32,887 కోట్లకు చేరింది. అదానీ గ్రూప్‌లోని ఏడు షేర్లలో ఎల్‌ఐసీ వాటాల విలువ రూ.12,234 పెరిగి రూ.58,017 కోట్లకు ఎగబాకింది. హిండెన్ బర్గ్ ఆరోపణల వల్ల ఏర్పడిన సంక్షోభం సమయంలో జీక్యూజీ అదానీకి చెందిన నాలుగు కంపెనీల్లో రూ.15,446 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. వీటిలో అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలు ఉన్నాయి. దీని తర్వాత అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ కంపెనీల్లో కూడా వాటాల కొనుగోలు చేసింది.ఇక బీమా దిగ్గజం ఎల్‌ఐసీ ఏసీసీ మినహా అన్ని అదానీ కంపెనీల్లో వాటాలు కలిగి ఉంది. గతవారం అమెరికా హిండెన్ బర్గ్ ఆరోపణలను తోసిపుచ్చుతూ.. అదానీకి క్లీన్ చిట్ ఇవ్వటంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. అదానీకి చెందిన పది లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.3.14 లక్షల కోట్లు పెరిగి మొత్తంగా రూ.14.36 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు అత్యధికంగా 65 శాతం పెరుగుదలను నమోదు చేశాయి.

## నేటినుంచి వన్డే, టీ20ల్లో కొత్త రూల్స్..

### బౌలింగ్ టీంపై భారీ ఎఫెక్ట్?




నేటి (డిసెంబర్ 12) నుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త క్రికెట్ రూల్ ట్రయల్ ప్రారంభం కానుంది. ఈ నియమానికి 'స్టాప్ క్లాక్' అని పేరు పెట్టారు.ఈ నిబంధన ప్రవేశంతో, ఓవర్ ముగిసిన తర్వాత ఫీల్డింగ్ జట్టు ఎక్కువ సమయం వృధా చేయలేరు. ఈ నిబంధన కేవలం తెల్ల బంతితో ఆడే క్రికెట్ ఫార్మాట్‌లో మాత్రమే వర్తిస్తుంది. అంటే, టెస్టు క్రికెట్‌లో ఈ నిబంధనను ప్రవేశపెట్టరు.ఈరోజు ప్రారంభం కానున్న ఇంగ్లండ్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్‌లో తొలిసారిగా ఈ నిబంధనను అమలు చేయనున్నారు. వచ్చే 6 నెలల పాటు వివిధ టీ20 సిరీస్‌లలో ఈ నిబంధనను అమలు చేయనున్నారు. ఇది ఆటపై ప్రతికూల ప్రభావం చూపకుండా, ప్రయోజనాలు కలిగి ఉంటే, అది %ు20, ాణ×%లో శాశ్వతంగా చేయనున్నారు.

స్టాప్ క్లాక్ రూల్ అంటే ఏమిటి?

ఈ నిబంధన ప్రకారం, ఒక ఓవర్ ముగిసిన 60 సెకన్లలోపు బౌలింగ్ జట్టు రెండో ఓవర్ వేయడానికి సిద్ధంగా ఉండాలి. ఒక ఓవర్ ముగిసిన వెంటనే, థర్డ్ అంపైర్ వాచ్ ప్రారంభమవుతుంది. ఈ గడియారం స్టేడియంలోని పెద్ద స్క్రీన్‌పై నడుస్తూనే ఉంటుంది. బౌలింగ్ చేసే జట్టు 60 సెకన్లలోపు రెండవ ఓవర్‌ను ప్రారంభించకపోతే, ఒక ఇన్నింగ్స్‌లో రెండుసార్లు ఇలా చేసినందుకు జరిమానా ఉండదు. అయితే, ఇది మూడోసారి జరిగితే, బౌలింగ్ జట్టుపై 5 పరుగుల పెనాల్టీ విధించబడుతుంది. అంటే బ్యాటింగ్ చేసే జట్టుకు అదనంగా 5 పరుగులు ఇవ్వనున్నారు.

## సూర్యతో పనిచేయడం ఓ థ్రిల్: బాబీ డియోల్

28 ఏళ్ల తర్వాత 'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్నారు బాబీ డియోల్ . ప్రస్తుతం ఆయన వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. అటు తమిళం, ఇటు తెలుగు చిత్రాలతో ముందుకెళ్తున్నారు. తెలుగులో 'హరిహర వీరమల్లు'తోపాటు బాలకృష్ణ చేయబోయే ఓ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో సూర్య నటిస్తున్న 'కంగువా'లో విలన్ గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు బాబీ దేవోల్. 'కంగువా' కథ, అందులో నా పాత్ర బాగా నచ్చింది. ఇక చిత్ర బృందం అయితే ఎప్పటికీ గుర్తుండిపోతుంది. సూర్య నటన అద్భుతంగా ఉంటుంది. అలాంటి అంకితభావం ఉన్న నటుడితో పని చేయడం ఆనందంగా ఉంది. తమిళంలో నా తొలి చిత్రమిది. ఇప్పటి దాకా ఈ తరహా పాత్ర చేయలేదు. ఇందులోనేను చేస్తున్న పాత్ర నా కంఫర్ట్ జోన్లో లేదు. ఎందుకంటే నాకు ఈ భాష తెలియదు. రెండు నెలల్లో తమిళం నేర్చుకోలేను' అని అన్నారు. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నారు. శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. 38 భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఐమ్యాక్స్, 3డీ వెర్షన్‌లోనూ ఇది అందుబాటులో ఉండనుంది. దిశా పఠానీ కథానాయికగా నటిస్తుండగా..వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.




## 15న విడుదలకు సిద్ధంగా అఘోరి



బుల్లితెర నటుడు సిద్ధు సిధ్ కథానాయకుడిగా మారి..హీరోగా నటించిన 'అఘోరి' చిత్రం ఈనెల 15న విడుదలకు సిద్ధమైంది. ఇందులో షాయాజీ షిండే వైవిధ్యభరితమైన పాత్రను పోషించారు. పీవీఆర్ పిక్చర్స్ విడుదల చేసే ఈ చిత్రాన్ని మోషన్ ఫిల్మ్ పిక్చర్స్ ఐఎన్‌సీ పతాకంపై నిర్మాత సురేష్ కే మేనన్ నిర్మించారు. డీఎస్ రాజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించగా, ఇతర పాత్రలను మైమ్ గోపి, డార్లింగ్ మదన గోపాల్, రియామికా, మాధవి, వెట్రి, కార్తీ, శరత్, డిజైనర్ భవన్ తదితరులు పోషించారు. వసంత్ ఛాయాగ్రహణం అందించగా, ఫోర్ మ్యూజిక్ బ్యాండ్ పేరుతో నలుగురు సంగీత దర్శకులు సంగీత స్వరాలను సమకూర్చారు. ఈ చిత్ర కథను దర్శకుడు డీఎస్ రాజ్‌కుమార్ వివరిస్తూ... ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఆరు నుంచి అరవైయేళ్ళ వారు చూసేలా అన్ని రకాల కమర్షియల్ ఫీచర్లతో రూపొందించాం. అఘోరిగా షిండే అద్భుతంగా నటించారు. కేరళలోని అటవీ ప్రాంతాల్లో వేసిన భారీ సెట్లలో అఘోరీలతో ఉండే సన్నివేశాలను భీతిగొల్పేలా తెరకెక్కించాం. సినిమాలో గ్రాఫిక్స్ ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచేలా ఉంటాయి. తెలుగులో 'సహా' చిత్రంలో నటించిన జక్కుల్లా బాబు ప్రతి నాయకుడి పాత్రను పోషించారు. కర్ణాటక ప్రభుత్వం నుంచి ఉత్తమ అవార్డు స్వీకరించిన శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించారని వివరించారు.

## 21న విడుదల కానున్న డంకీ

వైష్ణోదేవి ఆలయంలో షారూఖ్ పూజలు ఒకే ఏడాది రెండు వెయ్యి కోట్ల సినిమాలు చేసిన హీరోగా షారుఖ్ ఖాన్ సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ప్రథమార్థంలో 'పఠాన్'తో కలెక్షన్ కోత సృష్టిస్తే. ద్వితియార్థంలో 'జవాన్'తో కలెక్షన్‌ల మోత మోగించారు. ఇప్పుడు ఏడాది చివర్లో మరో సంచలనానికి సిద్ధమవుతున్నాడు ఈ బాలీవుడ్ బాద్‌షా. ప్రస్తుతం షారుఖ్ నటించిన 'డంకీ' చిత్రం విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. డిసెంబర్ 21వ తేదీన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర రిలీజ్‌కు ముందు షారుఖ్ ప్రముఖ పుణ్యక్షేత్రం జమ్మూకశ్మీర్‌లోని మాతా వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, ఏడాదిలో వైష్ణోదేవి ఆలయాన్ని షారుఖ్ సందర్శించడం ఇది మూడోసారి.




## 22న రిలీజ్‌కు సలార్ సిద్ధం పాటల విడుదల పై అభిమానుల్లో ఆత్రుత

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్‌తో మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నరు. సలార్ ఫస్ట్ సింగిల్‌కు అంతా సిద్ధమైంది. హోంబలే మ్యూజిక్‌లో పాటలను మీ ముందుకు తీసుకురాబోతున్నామని ట్వీట్ చేశారు మేకర్స్. మరికొద్ది సేపట్లో ఫస్ట్ సింగిల్ ప్రకటన ఉండబోతుందన్న అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు మూవీ లవర్స్. ఇటీవలే లాంఛ్ చేసిన సలార్ ట్రైలర్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారుతోంది. ఇటీవలే సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకోగా.. సలార్‌కు సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్వీరాజ్ సుకుమారన్ హోం బ్యానర్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేస్తోంది. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను రిలీజ్ చేస్తుండగా.. నార్తిండియాలో అనిల్ తడని ఈ సినిమాను విడుదల చేస్తోంది. ఇక ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తోంది.



## లవ్‌ట్రాక్‌లో పడ్డ అడవిశేష్



టాలీవుడ్‌లో ఉన్న యంగ్ డైనమిక్ హీరోల్లో ఒకరు అడివిశేష్. క్షణం, గూడఛారి, మేజర్, హిట్ 2 సినిమాలతో హీరోగా తనకంటూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఈ క్రేజీ హీరో కాంపౌండ్ నుంచి ఇప్పటికే గూఢచారి 2 వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అడివిశేష్ కొత్త సినిమాకు సంబంధించిన ప్రకటన ఒకటి బయటకు వచ్చింది. ఈ సారి లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రేమ.. దాని వెనకున్న యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొచ్చేందుకు అడివిశేష్, శృతిహాసన్ కలిసి వస్తున్నారు.. నయా సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. ఆసియన్ సునీల్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. మొత్తానికి చాలా కాలం తర్వాత అడివిశేష్ నుంచి లవ్ ట్రాక్ రాబోతుండటంతో అంతా ఆసక్తి నెలకొంది. ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ అడివి శేష్.. 'జీ2' నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శేష్ ఎక్స్ శృతి అంటూ తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ వదిలారు. శృతిహాసన్ ఆ మధ్య లవ్ అంటూ.. సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చింది. ఆమె ప్రేమాయణంలో కాస్త గందరగోళం నెలకొనడంతో తిరిగి సినిమాలలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. రీ ఎంట్రీలో ఆమెకు మంచి హిట్స్ కూడా పడ్డాయి. 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలతో హిట్స్ అందుకున్న శృతిహాసన్ రీసెంట్‌గా వచ్చిన 'హాయ్ నాన్న' సినిమాలోనూ మెరిసింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'సలార్'తో సంచలనానికి సిద్ధమవుతోంది. రీ ఎంట్రీలో స్టార్ హీరోలకే ఇంపార్టెన్స్ ఇచ్చిన శృతి.. ఇప్పుడు యంగ్ హీరో శేష్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమైంది. ప్రస్తుతానికి మేకర్స్ ఈ వివరాలను మాత్రమే రివీల్ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే అడివి శేష్ ఇప్పటి వరకు సస్పెన్స్ థ్రిల్లర్స్‌తో అలరిస్తూ వస్తున్నాడు. కానీ ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ చూస్తుంటే..

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నభా నటేష్ ఫోటోస్..!!

'ఇస్మార్ట్ శంకర్' మూవీ తో నబా నటేష్ ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. ఆ సినిమాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ తెలంగాణ స్లాంగ్ తో అదరగొట్టింది. అంతకు ముందు ఒకటి రెండు సినిమాలు చేసినా రాని గుర్తింపు ఈ సినిమాతో సొంతం చేసుకుంది నభా నటేష్. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో టాలీవుడ్ కి హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసి ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాలో హీరోయిన్ గా నటించింది.




## ఓజి నుండి పవర్ స్టార్ ఫ్యాన్స్ కు షాకింగ్ అప్డేట్.. క్లారిటీ ఇచ్చేసారుగా..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మోస్ట్ అవైటెడ్ మూవీ "ఓజిఈ సినిమా ఎప్పుడో 50 శాతం షూట్ పూర్తి చేసుకుందని అఫిషియల్ గా ప్రకటించారు. ఆ తర్వాత కూడా కొద్దీ శాతం షూటింగ్ పూర్తి చేసారు.అయితే ఇటీవల ఈ సినిమా షూట్ ను వాయిదా వేశారు. అందుకు కారణం అందరికి తెలుసు.. పవర్ స్టార్ 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కోసం బిజీ బిజీగా రాజకీయాల్లో గడుపు తున్నారు.దీంతో ఈయన సినిమాలన్నీ అటకెక్కాయి..అన్ని కూడా మధ్యలోనే ఆగిపోయాయి.. అలాగే ఓజి సినిమా కూడా వాయిదా పడక తప్పలేదు.

అసలు ఈ డిసెంబర్ లోనే ఈ సినిమా రిలీజ్ కూడా అవుతుందని ఫ్యాన్స్ భావించారు.. అంత ఫాస్ట్ గా పూర్తి చేసిన కూడా పవన్ కారణంగా లాస్ట్ లో వాయిదా పడక తప్పలేదు.. అయినప్పటికీ ఫ్యాన్స్ మాత్రం సోషల్ మీడియా వేదికగా ఓజి నుండి అప్డేట్స్ ఇవ్వమని మేకర్స్ ను కోరుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా మేకర్స్ అఫిషియల్ గా ఒక అప్డేట్ ఇచ్చారు..ఫ్యాన్స్ ఎప్పుడు ఆకలిగానే ఉంటారు.. వారికీ తాము ఇప్పుడు చెప్పబోయేది ఏంటంటే ప్రస్తుతం ఎలాంటి షూటింగ్ చేయడం లేదు.. అందుకే ఇప్పట్లో ఈ సినిమా నుండి ఎలాంటి అప్డేట్ ఇచ్చే పరిస్థితి లేదు.. కాబట్టి సోషల్ మీడియాలో



అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎవ్వరు ఆశించవద్దు..అంటూ మేకర్స్ క్లారిటీగా చెప్పారు.

దీంతో పవన్ ఫ్యాన్స్ బాగా డిజప్పాయింట్ అవుతున్నారు.ఇక ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కు జోడీగా ప్రియాంక మోహన్ ( %ూతీఱఅఖఱఅఝ వీశీష్ట్రఱఅ% ) హీరోయిన్ గా నటిస్తుంది.. అలాగే ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. డివివి దానయ్య డివివి ఎంటర్టైన్మెంట్స్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.